ఈనాడు
పశ్చిమ గోదావరి
సోమవారం 21 ఆగస్టు 2017 16 పేజీలు

అగ్నిప్రమాదం.. భారీ నష్టం



కొవ్వూరు పట్టణంలోని తలవెంట్రుకల కర్మాగారంలో ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించి భారీగా నష్టం వాటిల్లింది. సుమారు 4.5 టన్నుల తల వెంట్రుకలు కాలిపోయినట్టు అధికారులు చెబుతున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.


-వివరాలు ప్రధాన సంచికలో..

గోదావరి చెంతా లోలోపలికి..

- పడిపోతున్న భూగర్భ జలాలు
- విచ్చలవిడిగా తోడేస్తున్నారు
- డెల్టాలోనూ తాగునీటి కష్టాలు
- పుట్టగొడుగుల్లా నీటిశుద్ధి కేంద్రాలు
- ఆశ్చర్యపోయిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు

ప్రభుత్వానికి పైసా చెల్లించకుండా భూగర్భ జలాలు విచ్చలవిడిగా తోడేస్తూ లీటరు 20 రూపాయలకు అమ్ముకుంటుంటే మీరు ఏం చేస్తున్నారు? భూగర్భ జలాల దుర్వినియోగం జరగకుండా అడ్డుకోవడానికి తీసుకుంటున్న చర్యలు, రీఛార్జిపై మూడు నెలల్లో నివేదిక ఇవ్వండి.

- ఈనెల 19న అమరావతిలో జరిగిన సమావేశంలో రాష్ట్రంలో నీటి వనరుల వినియోగంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ హుకుం సింగ్ ఆదేశం.



జిల్లాలో సగటు నిల్వలతో పోలిస్తే అట్టడుగున భూగర్భ జల నిల్వలు ఉన్న ప్రాంతాలు

గ్రామం	భూగర్భ జలాల స్థాయి (మీటర్లు)
చాగల్లు	62.23
కొయ్యలగూడెం	75.63
దూబచర్ల	60.96
జి.కొత్తపల్లి	59.26
నారాయణపురం	57.16
వెంకటరామన్నగూడెం	48.33
చల్లచింతలపూడి	49.06
రామవాపురం	37.93
ఏలూరు	38.51
విజయరాయి	35.83
ముండూరు	32.49

భీమవరం పట్టణం, కొయ్యలగూడెం గ్రామీణ న్యూస్‌టుడే

ఔను గోదావరి పక్కనే ఉన్న జిల్లాలో నీటి కోసం ఎదురుచూస్తోన్న గ్రామాలు ఎన్నో. ఇష్టానుసారం భూగర్భజలాలను తోడేస్తున్నారు. మళ్లీ వర్షం కురిసి నీరు భూమిలో ఇంకే వరకు ఇదే పరిస్థితి నెలకొంటోంది. సాధారణంగా 9 మీటర్ల లోతున భూగర్భ జలాలు అందుబాటులో ఉండాలి. గోదావరి పక్కనే ఉన్నా మన జిల్లాలోని డెల్టాలో 16 మీటర్ల లోతున చూసినా కానరావు. మెట్ట ప్రాంతాల్లో 70 మీటర్ల దిగువన వెతికినా చుక్కనీరు ఉండటం లేదు. దీనిబట్టి చూస్తే భూగర్భ జలాలు ఏవిధంగా (మిగతా 7లో)

జిల్లాలో భూగర్భ జల నిల్వల స్థాయి పరిశీలిస్తే... (మీటర్ల లోతున)



ఒక క్లిక్‌తో సమగ్ర సమాచారం!

- త్వరలో ఇంటింటికి డిజిటల్ సంఖ్యలు
- జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తణుకు




ఇంటింటి సర్వే చేస్తున్న సిబ్బంది

తణుకు, న్యూస్‌టుడే

జిల్లాలో విద్య, వైద్య, ఆరోగ్య సేవలపరంగా అభివృద్ధి చెందిన తణుకును ఆకర్షణీయ పట్టణంగా మార్చేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేశారు. జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ మ్యాపింగ్(జీఐఎస్) ద్వారా పట్టణంలో ఆదాయ వనరులు, రెవెన్యూ సమాచారం, ఇంటి సంఖ్యలను శాస్త్రీయ పద్ధతిలో కేటాయించేందుకు సర్వే చేపట్టారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, కడప, గుంటూరు జిల్లాల్లో సర్వే జరుగుతోంది. పశ్చిమలో తణుకు తర్వాత కొవ్వూరు పట్టణంలో నిర్వహిస్తారు. సర్వే బాధ్యతలను ఆర్వీ (మిగతా 7లో)

కాగిత రహిత పాలనలో భాగంగా ఇప్పటికే జిల్లాలోని కొన్ని శాఖల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేశారు. మరికొన్ని శాఖల సమాచారాన్ని సేకరించే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ప్రస్తుతం జీఐఎస్ మ్యాపింగ్ సర్వే చేస్తున్నారు. దీని ప్రకారం ప్రతి ఇంటికి డిజిటల్ సంఖ్య కేటాయించనున్నారు. భవిష్యత్తులో ఒక్క క్లిక్ చేస్తే సంబంధిత ఇంటి సమాచారం అంతర్జాలంలో లభిస్తుంది. ఇందుకు జిల్లాలోని తణుకు పట్టణాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సర్వేను ప్రారంభించారు.



అంతర్జాలంలో రెవెన్యూ అప్‌డేట్ సర్వే



పట్టుబడిన గంజాయిని పరిశీలిస్తున్న డీఎస్పీ, పోలీసులు

జిల్లా కేంద్రం ఏలూరు సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఒడిశా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాలనుంచి కొన్ని ముఠాలు గంజాయిని దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీరు ఏలూరు శివార్లతో పాటు వట్లూరు, సత్రంపాడు ప్రాంతాలను కేంద్రంగా చేసుకొని టోకు లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు. వీరి వద్ద సరకు కొనుగోలు చేసిన వారు ఇంజినీరింగ్ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని గంజాయి సరఫరా చేస్తున్నారు.

గం'జాయ్' ఎర!

- విద్యార్థులే లక్ష్యంగా జోరుగా విక్రయాలు
- ఏలూరు శివారు ప్రాంతాల్లో స్థావరాలు
- రెండు రోజుల్లో 55 కిలోలు స్వాధీనం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే

కొన్నేళ్ల క్రితం గంజాయి విక్రయాలకు ఏలూరు శివారు సత్రంపాడు, వట్లూరు ప్రాంతాలు పెట్టింది పేరు. దాదాపు 50- 60 కుటుంబాలు గంజాయి ఎగుమతులు, దిగుమతులు నిర్వహిస్తూ ఉండేవి. అప్పట్లో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నిఘా బృందాల ద్వారా సమాచారం సేకరించి ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా ఈ ముఠాలను ఉక్కుపాదంతో అణచివేశారు. దీంతో కొంత కాలం పాటు స్తబ్దుగా ఉన్న గంజాయి అమ్మకాలు ఇక్కడ ఇంజినీరింగ్ కళాశాలల రాకతో మళ్లీ పుంజుకున్నాయి. నిఘా తగ్గడంతో నగర శివార్లలో ఈ దందా విస్తరిస్తోంది. తాజాగా ఎస్పీ రవిప్రకాష్, ఎక్సైజ్ డీసీ భాస్కరరావులు చొరవ తీసుకుని దాడులు చేయించడంతో భారీ ఎత్తున నిల్వలు బయటపడుతున్నాయి.

16వ నెంబరు జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న వట్లూరు, సత్రంపాడు, పెదవేగి మండలం అమ్మపాలెం, యాదవ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు శని, ఆదివారాల్లో నిర్వహించిన దాడుల్లో భారీ ఎత్తున గంజాయి నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఎక్సైజ్ సిబ్బంది ఐదు కిలోల (మిగతా 2లో)

గృహాల్లో గుట్టుగా విక్రయాలు

☛ ఏలూరు శివార్లలో గంజాయి నిల్వలు స్వాధీనం ☛ ఏకకాలంలో నాలుగుచోట్ల దాడులు



యాదవ్‌నగర్ వద్ద ఇంట్లో ఉన్న గంజాయిని బయటకు తీసుకువస్తున్న పోలీసులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన ఏలూరు శివార్లలో గంజాయి కార్యకలాపాలు వెలుగుచూశాయి. నగర శివారు ప్రాంతంలో ఆదివారం సాయంత్రం పోలీసులు ఏకకాలంలో నాలుగుచోట్ల చేసిన తనిఖీల్లో 50 కిలోల గంజాయి బయటపడింది. వీటికి సంబంధించి ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వీరు ఎక్కడి నుంచి గంజాయిని తీసుకువస్తున్నారు.. ఎవరికి అమ్ముతున్నారు. వీరి వెనుక ముఠా సభ్యులు ఎవరెవరు ఉన్నారు.. ఇంకా ఏఏ ప్రాంతాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నారనే అంశాలపై దృష్టి పెట్టి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలో వరుసగా గంజాయి కార్యకలాపాలు వెలుగుచూడటంతో ఎస్పీ దీనిపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఎస్పీ ఆదేశాల మేరకు ఏకకాలంతో తనిఖీలు నిర్వహించారు. ఏలూరు డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నలగురు సీఐలు, ఎస్సైలు, సుమారు 100 మంది పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. పెదపాడు మండలం వట్లూరు హౌసింగ్ బోర్డ్ కాలనీలో, ఏలూరు మండలం సత్రంపాడు ఎమ్మార్సీ కాలనీ, సత్రంపాడు కొత్తయాదవ్‌నగర్, పాత యాదవ్‌నగర్‌లో దాడులు చేశారు. దీంతో అక్కడ స్థానిక ప్రజలు ఏం జరుగుతుందో తెలియక గందరగోళానికి లోనయ్యారు. పనిలోపనిగా పోలీసులు వాహనాలను కూడా తనిఖీలు చేశారు.

యాదవ్‌నగర్ ప్రధాన అడ్డా..

సత్రంపాడు పాత యాదవ్‌నగర్‌లో నగర సీఐ రాజశేఖర్, ఎస్సై రామారావు సోదాలు నిర్వహించారు. ఇక్కడి నివాస ప్రాంతాల్లో 50 కిలోల గంజాయి నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. అనుమానం ఉన్న నివాసాలన్నింటిలో తనిఖీలు చేశారు. మూడు గృహాల్లో పెద్దఎత్తున గంజాయి నిల్వలు దొరికాయి. మరో ఇంటికి తాళం వేసి ఉండటంతో పోలీసులు దానిని పగులగొట్టి సోదాలు చేయగా అక్కడ ఏమీ లభించలేదు. మొదట కొందూరు పద్మ ఇంట్లో, తరువాత గాలం కోటేశ్వరి, తిరుపతమ్మ ఇళ్లల్లో గంజాయి నిల్వలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇవన్నీ మూటలుగా కట్టి ఉన్నాయి. అక్కడి స్థానికులను విచారించిన అనంతరం పద్మను, కోటేశ్వరిని అదుపులోకి తీసుకున్నారు. మరో మహిళ తిరుపతమ్మ పరారీలో ఉంది. స్వాధీనం చేసుకున్న గంజాయి మూటలను తూకం వేయగా 50 కిలోలు వచ్చింది. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్పీ రవిప్రకాష్ ఆదేశాల మేరకు సోదాలు చేశామన్నారు. ఈ ముఠా సభ్యులు గంజాయిని ఎక్కడినుంచి తెస్తున్నారనే దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. తనిఖీల సమయంలో ద్విచక్రవాహనంపై వెళుతూ అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు యువకులను కూడా అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ప్రాంతాల్లో టూటౌన్ సీఐ మధుబాబు, ఏలూరు గ్రామీణ సీఐ అడపా నాగమురళి, భీమడోలు సీఐ దుర్గాప్రసాద్, ఎస్సైలు పైడిబాబు, ఎంవీ సుభాష్ సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న ప్రాంతంలో గుమిగూడిన స్థానికులు

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

మెప్మా పీడీ ప్రకాశరావు

శాంతినగర్(ఏలూరు నగరం), న్యూస్‌టుడే: జిల్లాలో మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించేలా డిజిటల్ లిటరసీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మెప్మా పీడీ ఎన్.ప్రకాశరావు చెప్పారు. మెప్మా ఆధ్వర్యంలో ఆదివారం వయోజన నిరక్షరాస్యులకు ప్రాథమిక స్థాయి పరీక్షను నిర్వహించారు. ఏలూరు శాంతినగర్ సామాజిక భవనంలో మహిళలు పరీక్ష రాస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ భాస్కర్ నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలో ఆదివారం 140 కేంద్రాలలో నిరక్షరాస్యులైన మహిళలకు ప్రాథమిక స్థాయి పరీక్ష నిర్వహించగా 5,316 మంది హాజరయ్యారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న స్వయం సహాయక బృందాల మహిళలంతా అక్షరాస్యులై తమ వ్యాపారాలను స్వయంగా నిర్వహించుకోవాలనే లక్ష్యంతో గత మార్చిలో 12,399 మందికి పరీక్ష నిర్వహించగా 8వేల మంది హాజరైనట్లు చెప్పారు. వీరిలో 5,700 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఇంకా మిగిలిన వారిని గుర్తించి సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేలా చేపట్టిన ఈ కార్యక్రమంపై కలెక్టర్ ప్రతివారం సమీక్ష నిర్వహిస్తున్నారని చెప్పారు. జిల్లాలో ప్రస్తుత లెక్కల ప్రకారం కనీసం ఆరు లక్షల మంది నిరక్షరాస్యులు ఉంటారని అంచనా వేసినట్లు చెప్పారు. త్వరలోనే వివిధ వర్గాల వయోజన నిరక్షరాస్యులను గుర్తించి వారందరికీ చదువు చెప్పించే కార్యక్రమాన్ని కలెక్టర్ భాస్కర్ చేపట్టారన్నారు. జిల్లాలో లెవెల్ ఎ గ్రేడ్ పరిధిలో ఎంపికైన వయోజన నిరక్షరాస్యులకు నవంబరు 30న పరీక్ష నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ కేతినీడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న మెప్మా పీడీ ఎన్.ప్రకాశరావు

బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షునిగా బుద్ధవరపు

పెదతాడేపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని తాడేపల్లిగూడెం మండలంలోని పెదతాడేపల్లిలోని గాయత్రీ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. అనంతరం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కెఎల్ఎన్. ధనకుమార్ (జంగారెడ్డిగూడెం), జిల్లా అధ్యక్షులుగా బుద్ధవరపు సత్య వెంకట సుబ్బారావు (తాడేపల్లిగూడెం), ప్రధాన కార్యదర్శిగా చల్లా సాయి (భీమవరం), కోశాధికారి కూచిభట్ల ప్రసాద్ (తాళ్లపూడి), స్టీరింగ్ కమిటీ ఛైర్మన్‌గా పుల్లాభొట్ల వెంకట సూర్యనారాయణ మూర్తిని (తాడేపల్లిగూడెం), కార్యనిర్వాహక అధ్యక్షునిగా గన్నవరపు శ్రీనివాస్ (నరసాపురం), యూత్ విభాగానికి గౌరవ అధ్యక్షునిగా సబ్నివీసు కృష్ణమోహన్ (తాడేపల్లిగూడెం), అధ్యక్షునిగా బొందలపాటి సుబ్రహ్మణ్య శర్మ (కొవ్వూరు), కార్యదర్శిగా చెరుకుపల్లి సంతోష్ (భీమవరం)ను సభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా చక్రావదానుల రెడ్డప్ప దవేజీ వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.



ఎన్నికైన బ్రాహ్మణ సంఘం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు

గం'జాయ్' ఎర!

(మొదటిపేజీ తరువాయి) గంజాయిని పెదవేగి మండలం అమ్మపాలెంలో స్వాధీనం చేసుకోగా, ఆదివారం సాయంత్రం ఏలూరు పోలీసులు వట్లూరులో హౌసింగ్‌బోర్డు కాలనీ, సత్రంపాడులో యాదవ్‌నగర్, సత్రంపాడు లా కళాశాల వెనక ప్రాంతాల్లో తనిఖీలు చేసి మొత్తం 50 కిలోల సరకును స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.లక్షల్లోనే ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. గంజాయి వ్యాపారం ఏళ్ల తరబడి ఇక్కడ వేళ్లూనుకుని ఉందని పోలీసు దాడులతో స్పష్టమవుతోంది. ఈ గ్రామాల్లో కొందరు బిహార్, ఒడిశా, పశ్చిమబంగ రాష్ట్రాలతో పాటు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లో 5 నుంచి 50 కిలోల చొప్పున గంజాయి కొనుగోలు చేసి కార్లు, లారీలు, రైళ్లలో వట్లూరు, సత్రంపాడు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక్కడి టోకు వ్యాపారులు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే సాధువులు, ఏజెంట్లు, చిన్న చిన్న వ్యాపారులకు దీనిని విక్రయిస్తున్నారు. ఈ వ్యాపారంలో ప్రధానంగా మహిళలే కీలకపాత్ర పోషిస్తుంటారు. విక్రయ కేంద్రాల్లో ఎక్కువగా మహిళలు, వృద్ధులే ఉంటారు. ఆదివారం నాటి దాడుల్లో కూడా మహిళలు, వృద్ధులే పోలీసులకు చిక్కడం విశేషం. చిన్న వ్యాపారులు కొద్దిమొత్తంగా గంజాయిని సాధారణ ప్రజలు, విద్యార్థులకు విక్రయిస్తున్నారు. కొద్దికాలంగా ఏలూరు శివారులో జాతీయ రహదారిని ఆనుకుని పలు ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పడ్డాయి. ఆయా కళాశాలల్లో యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి అమ్ముతున్నట్లు తెలిసింది. ఇది భారీ ఎత్తున సాగుతుండగా, ఇటీవల ఒక విద్యార్థి గంజాయి మత్తుకు బానిసై చనిపోయినట్లు సమాచారం.

❁ ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని కిలో రూ.3500కు తెచ్చి ఇక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

❁ అక్కడికి వచ్చే విద్యార్థులను తోటలు, నిర్జన ప్రదేశాలు, భవనాల వెనక భాగాల్లోకి తీసుకెళ్లి హుక్కా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిసింది.

❁ గంజాయి నిల్వలను రహస్య ప్రాంతంలో గానీ, రేకుల షెడ్డుల్లో గానీ ఉంచి మరోచోట విక్రయ లావాదేవీలు నడుపుతున్నట్లు సమాచారం. డబ్బులు ఇచ్చిన వారికి సరకు తెప్పించి అప్పగిస్తున్నారు.

ప్రాణాలతో చెలగాటం

ప్రభుత్వం నిషేధించిన జాబితాలో గంజాయి కూడా ఉందన్న విషయం అందరికీ తెలిసినా గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. కొంతకాలంగా పోలీసులు, ఎక్సైజ్ అధికారుల నిఘా కొరవడటంతో వీరు యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఏలూరు శివారు ప్రాంతాల్లో ఇంజినీరింగ్, వైద్య కళాశాలలు, ఇతర కళాశాలల విద్యార్థులు గంజాయి మత్తులో జోగుతూ జాతీయ రహదార్లపై బైక్‌రైడ్‌లకు దిగుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు.

❁ గంజాయి హుక్కా వాడకంతో ఊపిరితిత్తులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని.. గంజాయి మత్తు నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుండటంతో శరీరంపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతారని నిపుణులు పేర్కొంటున్నారు.

❁ విద్యార్థుల మేధాశక్తి, ఆలోచనా శక్తి, జ్ఞాపకశక్తిపై కూడా గంజాయి తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. గంజాయికి బానిస అయిన వారు పదేపదే దాన్ని తీసుకోవాలనే భావనతో ఉంటారని.. అది దొరకని రోజున పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తారని నిపుణులు చెబుతున్నారు.

❁ గంజాయి మత్తు కుటుంబాల్లోనూ చిచ్చు రేపుతుంది. దీనిని తీసుకునే వ్యక్తులు చిరాకు, పరాకుగా ఉండటం వల్ల మాటలపై నియంత్రణను కోల్పోతారు. దీనివల్ల కుటుంబాల్లో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని నిపుణులు చెబుతున్నారు.

నిరంతర నిఘా

ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి లావాదేవీలపై నిరంతరం నిఘా ఉంచుతున్నాం. గతంలో ఇక్కడ గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రాగా దాడులు నిర్వహించాం. తర్వాత అలాంటి ఛాయలు కనిపించలేదు. ఇప్పుడు మళ్లీ సమాచారం రావడంతో దాడులు చేసి పట్టుకున్నాం. ఇక నుంచి వీటిపై గట్టి నిఘా ఉంచుతాం. విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లి విలువైన ప్రాణాలు పోగొట్టుకోవద్దని మనవి చేస్తున్నాం.

- వైబీ భాస్కరరావు, ఉపకమిషనరు, జిల్లా మద్యనిషేధ, అబ్కారీ శాఖ

ప్రత్యేక బృందాలతో దాడులు

గంజాయి వాడకం ప్రమాదకరం. గంజాయి అమ్మినా, సరఫరా చేసినా, వాడినా కఠిన చర్యలు తీసుకుంటాం. చట్టప్రకారం శిక్షిస్తాం. ఇంకా ఎక్కడెక్కడ గంజాయి ఛాయలు ఉన్నాయో గుర్తించేందుకు ప్రత్యేక బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపడతాం. వీటిని విద్యార్థులకు అందిస్తున్నారేమో పరిశీలిస్తున్నాం. అసలు గంజాయిని ఎక్కడెక్కడ నుంచి, ఎవరెవరు దిగుమతి చేసుకుంటున్నారో కూడా దర్యాప్తు చేస్తున్నాం. భవిష్యత్తులో గంజాయి ఛాయలు జిల్లాలో కనిపించని విధంగా చర్యలు చేపడుతున్నాం. **- రవి ప్రకాష్, జిల్లా ఎస్పీ**

యూఫోరియా రుగ్మతకు గురవుతారు

యువత గంజాయి తీసుకుంటే యుఫోరియా అనే రుగ్మతకు గురవుతారు. మెదడుపై నియంత్రణ కోల్పోయి తాను శక్తిమంతుడిని.. ఏమైనా చేయగలను అనే భావనలోకి వెళ్లిపోతారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేస్తున్నారో తెలియని స్థితిలో ప్రాణాల మీదికి తెచ్చుకుంటారు. దీర్ఘకాలంగా వాడితే వణుకు రావడం, భయం, ఎవరో కొడుతున్న భావన వస్తుంది. జీవితంలో సంతృప్తిని కోల్పోతారు.

- ఎ.హరికృష్ణ, వైద్య నిపుణుడు, ఏలూరు ప్రభుత్వాసుపత్రి

టీకా వేయిద్దాం.. వ్యాధులను తరిమేద్దాం



✷ 69 శాతం మందికి ఎంఆర్ వ్యాక్సిన్ ✷ అంగన్‌వాడీ, సీఎం ఆరోగ్య కేంద్రాల్లో లభ్యం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే

మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధులు రాకుండా ముందస్తుగా నివారించేందుకు ప్రభుత్వం ద్వారా ఎంఆర్ టీకా వేసే కార్యక్రమం జిల్లాలో వేగంగా సాగుతోంది. ఈనెల 1 నుంచి మొదలైన ఈ కార్యక్రమం సెప్టెంబరు 8 వరకు కొనసాగనుంది. జిల్లాలో ఇప్పటికే 69 శాతం మందికి టీకాలు వేశారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికి ఒక డోసు టీకా ఇస్తారు. అయితే చాలామందిలో అవగాహనలేక, పిల్లలకు జ్వరాలు వస్తాయేమోననే భయంతో టీకాలు వేయించడం లేదు. వైద్య సిబ్బందిలో కొందరు టీకాలు వేయకుండానే వేసినట్లు రాతలు రాస్తున్నారన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులే బాధ్యత తీసుకుని తమ పిల్లలకు టీకా వేయించాల్సిన ఆవశ్యకత ఉంది. వైద్యశాఖ ఆధ్వర్యంలో సిబ్బంది ఈనెల 1 నుంచి 15 వరకు పాఠశాలల్లో విద్యార్థులకు ఈ టీకాలు వేశారు. 15 తర్వాత నుంచి ఇంటింటికీ తిరిగి, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర ప్రాంతాల్లో వేస్తున్నారు. ఈ టీకాను కచ్చితంగా వేయించి పిల్లల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వం కోరుతోంది.

ప్రమాదకరం రుబెల్లా..

☆ మహిళ గర్భం దాల్చిన తొలిదశలో రుబెల్లా ఇన్‌ఫెక్షన్ సంక్రమిస్తే పిల్లలకు కంజెనైటల్(పుట్టుకతో సంక్రమించే) రుబెల్లా సింట్రోమ్ సీఆర్ఎస్ కలగవచ్చు. అది గర్భస్థ శిశువులకు, నవజాత శిశువులకు ప్రాణాంతకంగా మారవచ్చు. గర్భం దాల్చిన తొలిదశలో రుబెల్లా ఇన్‌ఫెక్షన్ సోకిన తల్లులకు పుట్టిన చిన్నారుల్లో కళ్లలో నీటికాసులు, శుక్లాలు, బుద్ధి మాంద్యం, గుండె సంబంధిత లోపాలు ఏర్పడవచ్చు.

☆ రుబెల్లా సోకిన గర్భిణులకు గర్భస్రావం, మృతశిశువు జన్మించడం వంటివి కూడా జరగవచ్చు.

జిల్లాలో ఇలా..

✷ 9 నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలు	:	8.36 లక్షలు
✷ ఇప్పటి వరకు టీకాలు వేయించుకున్నవారు	:	5.76 లక్షలు
✷ టీకాలు వేయించుకున్న వారి శాతం	:	69
✷ లక్షిత ఎంఆర్ దోసులు	:	9.79 లక్షలు

ఎక్కడ వేస్తారు..

☆ జిల్లాలో ఉన్న పాఠశాలల్లో టీకాలు వేసే ప్రక్రియ 87 శాతం నుంచి 90 శాతం వరకు పూర్తయింది. ఇంకా మిగిలిన వారికి ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేస్తారు. పాఠశాలల్లో ఎక్కువ మంది ఉంటే సిబ్బంది అక్కడికే వచ్చి వేస్తారు.

☆ పాఠశాలలకు వెళ్లని, మిగిలిన పోయిన చిన్నారులకు గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో అవుట్‌రీచ్, సంచార కేంద్రాల ద్వారా టీకా వేస్తారు.

☆ ఏదైనా గుర్తించిన ప్రాంతంలో ఎక్కువ మంది చిన్నారులు టీకా వేయించుకోకపోతే వీరి కోసం చివరి వారంలో మరోసారి శిబిరం నిర్వహిస్తారు.



విద్యార్థినికి టీకా వేస్తున్న సిబ్బంది

ప్రాణాంతకం మీజిల్స్..

☆ మీజిల్స్ (తట్టు) అనేది ప్రాణాంతక వ్యాధి. చిన్నారుల్లో వైకల్యాలు, మరణాలకు ఇది కారణమవుతుంది.

☆ ఇది అంటువ్యాధి. ఇది సోకిన వ్యక్తి దగ్గడం, తుమ్మడం ద్వారా ఇతరుకు వ్యాపిస్తుంది.

☆ న్యూమోనియా, డయేరియా(అతిసారం), మెదడు సంక్రమణల వంటి ప్రాణాంతక రోగాలు పిల్లలకు కలిగేలా మీజిల్స్(తట్టు) చేస్తుంది.

☆ ఎక్కువ జ్వరంతోపాటు ఒంటిపై ఎర్రటి దద్దుర్లు, దగ్గు, ముక్కు కారడం(జలుబు), కళ్లు ఎర్రబడటం మీజిల్స్ లక్షణాలు.

ఎవరికి వేయించాలి..

☆ మీజిల్స్, రుబెల్లా నిరోధక టీకాను గతంలో వేయించారా లేదా అన్నదానితో సంబంధం లేకుండా 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులందరికీ వేయించాలి. తేలికపాటి శ్వాస సంబంధిత ఇబ్బందులు, అతిసారం, తక్కువ జ్వరం వంటి చిన్న చిన్న అస్వస్థలు ఉన్నా కూడా టీకా వేయించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

☆ అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధుల(స్పృహకోల్పోవడం, అపస్మారకస్థితి)తో ఆసుపత్రిలో చేరిన చిన్నారులకు, గతంలో మీజిల్స్(తట్టు), రుబెల్లా టీకా వల్ల అలర్జీ, ప్రతిచర్యకు లోనైన అనుభవం ఉన్నవారికి వేయించకూడదు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సంప్రదించవచ్చు..

జిల్లాలో తట్టు, రుబెల్లా టీకా అందనివారిని గుర్తించి వారందరికీ టీకాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి టీకాలు వేయించవచ్చు. పట్టణాల్లో అయితే ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వేయించవచ్చు. ఒకవేళ పాఠశాలల్లో ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్లు గుర్తిస్తే సిబ్బందిని అక్కడికి పంపుతాం. ప్రతి చిన్నారికి టీకా వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.

- కె.కోటేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి



మాట్లాడుతున్న 'ఆపస్' రాష్ట్ర అధ్యక్షుడు బాపిరాజు

పీఆర్‌సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్‌సీ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షుడు డి.బాపిరాజు కోరారు. ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏలూరు పవరుపేటలోని అరవింద విద్యాలయంలో ఆదివారం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాజకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు భాగస్వామ్య పింఛను (సీపీఎస్) విధానాన్ని రద్దుచేసి పాత పింఛను విధానాన్ని కొనసాగించాలన్నారు. ఆపస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రాంబాబు మాట్లాడుతూ నవంబరు 11, 12 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్న ఆపస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అర్ధ వేతనంతో కూడిన సెలవును నగదుగా మార్చుకునే సదుపాయాన్ని రద్దుచేసిన తేదీ నుంచి వర్తింపజేయాలని కోరారు. అనంతరం ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డులు అందుకున్న ఆపస్ నాయకుడు బి.లక్ష్మణస్వామిని సన్మానించారు. ఆపస్ జిల్లా ఉపాధ్యక్షుడు రామనాగేశ్వరరావు, కార్యదర్శి ఉమామహేశ్వరరావు, కోశాధికారి శర్మ, ఏవీ రమణ, జి.గణపతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాస్మోకల్చరల్ స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షుడు బుద్ధావతారంరాజు

యువతలో క్రీడాస్ఫూర్తి నింపడానికే పోటీలు

లజపతిరాయ్‌పేట (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: యువతలో క్రీడాస్ఫూర్తి నింపడానికే షటిల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలు పాలకొల్లులో నిర్వహిస్తున్నామని కాస్మో కల్చరల్ స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షుడు చెరుకూరి బుద్ధావతారంరాజు అన్నారు. పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించి క్రీడానైపుణ్యాన్ని పెంపొందించడానికి ఏటా బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.పున్నయ్యచౌదరి మాట్లాడుతూ ఏటా క్రమం తప్పకుండా పాలకొల్లులో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయి పోటీల్లో మహిళలు, పురుషులు విభాగాల్లో కూడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 27న భీమవరంలో జరిగే సౌత్‌జోన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు రాష్ట్రస్థాయి క్రీడాకారులు పాల్గొంటారన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ప్రావీణ్యం సంపాదించాలని అందుకు పి.వి.సింధు నిదర్శనమన్నారు. ఇక్కడకు వచ్చే క్రీడాకారులు జాతీయస్థాయిలో కూడా ఆడినవారు ఉన్నారన్నారు. వీరందరికీ విద్యా ఉద్యోగాల్లో మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రఘురామరాజు ఏఎంసీ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు, గౌరవ అధ్యక్షుడు సిహెచ్.శ్రీనివాసరాజు, బాల్‌బ్యాడ్మింటన్ జిల్లా కార్యదర్శి వి.వి.సోమరాజు తదితరులు మాట్లాడారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల పరిచయం, ఎంపిక జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ కె.ఎస్.పి.ఎన్.వర్మ, భూన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కళకళలాడిన బండిముత్యాలమ్మ ఆలయం



ముత్యాలపల్లి (మొగల్తూరు), న్యూస్‌టుడే: ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కళకళలాడింది. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మీరూ బ్యూటీషియన్ అవ్వండి..!

'ఈనాడు వసుంధర కుటుంబం' ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ

సీజన్ ఏదైనా ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవాలన్నది స్త్రీలందరికీ సహజంగా ఉండే కోరికే. దీని కోసం చాలామంది బ్యూటీపార్లర్లకు సైతం పరుగులు తీస్తూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే 'ఈనాడు వసుంధర కుటుంబం' నిర్వహిస్తోన్న 'మీరూ బ్యూటీషియన్ అవ్వండి..!' ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరుకండి. సౌందర్యాన్ని పెంపొందించే వివిధ అంశాలు నేర్చుకుని బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేయండి. మిమ్మల్ని మీరు అందంగా తీర్చిదిద్దుకోవడమే కాకుండా ఇతరులను అందంగా అలంకరించడం ద్వారా స్వయంఉపాధి కూడా పొందండి.

కార్యక్రమ వివరాలు:

- **శిక్షణ తేదీ:** ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 02 వరకు (10 రోజులు)
- **సమయం:** ఉదయం 10గం॥ నుంచి మధ్యాహ్నం 1గం॥ వరకు
- **ఫీజు:** రూ. 3500/-
- రిజిస్ట్రేషన్లు మరియు శిక్షణ స్థలం: **ఈనాడు కార్యాలయం, ముత్యాలమ్మ గుడి దగ్గర, ఏలూరు రోడ్, తాడేపల్లిగూడెం.**
- ఈ కార్యక్రమానికి సంబంధించి మరిన్ని వివరాలకు **8008551062** నంబర్లో సంప్రదించగలరు. (ఉదయం 9గం॥ నుంచి సాయంత్రం 5గం॥ వరకు)

గమనిక:

- వసుంధర కుటుంబంలో సభ్యత్వం పొందడానికి 18సం॥ వయసు నిండిన స్త్రీలు మాత్రమే అర్హులు.
- ఈ కార్యక్రమానికి కొత్తగా రిజిస్టర్ చేసుకున్న వారు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోగ్రాఫ్స్ తప్పనిసరిగా వెంట తీసుకురాగలరు.
- కోర్సు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ అందజేస్తారు.
- బ్యాచ్‌కి కనీసం 10మంది అభ్యర్థులు ఉంటేనే తరగతులు నిర్వహిస్తారు.
- శిక్షణకు వచ్చే అభ్యర్థులు వెంట నోట్‌బుక్, పెన్ తెచ్చుకోగలరు.

నేర్పించే అంశాలు

❀ రెగ్యులర్ మేకప్ ❀ బ్రైడల్ మేకప్ ❀ రిసెప్షన్ మేకప్ ❀ చెవులు కుట్టడం (ఇయర్ పియర్సింగ్) ❀ పులిపిర్ల నివారణ (వార్ట్స్ రిమూవల్) ❀ స్కిన్ వైటెనింగ్ ట్రీట్‌మెంట్ ❀ కంటి చుట్టూ ఉండే వాపుని తగ్గించే విధానాలు (పఫ్ఫీ ఐస్ ట్రీట్‌మెంట్) ❀ గాల్వానిక్ ఫేషియల్ ❀ ముఖానికి తక్షణమే మెరుపునిచ్చే ఫేషియల్ ❀ శోభి మచ్చల నివారణ ❀ చర్మం ప్రకాశవంతంగా మెరిసేందుకు బాత్ ఆయిల్ తయారీ
❀ పేను కొరుకుడు సమస్యకు చికిత్స
❀ సాధన హెయిర్‌కట్
❀ లేజర్ కమ్ స్టెప్ కట్
❀ ఫ్రంట్ ఫంకీ హెయిర్ కట్
❀ బేబీ హెయిర్‌కట్స్
❀ ప్రకాశవంతమైన చర్మం కోసం ప్రత్యేకమైన జ్యూస్ తయారీ
❀ బేబీ బాత్‌పౌడర్ తయారీ
❀ హెర్బల్ ఆయిల్ తయారీ
❀ హెర్బల్ షాంపూ తయారీ
❀ నెయిల్ ఆర్ట్స్- 10 రకాలు

దెందులూరు

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: అప్పనవీడులోని అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు మారేపల్లి సీతారామానుజాచార్యులు స్వామికి అభిషేకాలు, అర్చనలు, విశేషనామార్చనలు నిర్వహించారు. 108 ప్రదక్షిణలు అనంతరం భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.



మురుగు డ్రెయిన్‌లోకి పోతున్న వర్షం నీరు

డ్రెయిన్‌లలో పెరిగిన నీటి ప్రవాహం

దెందులూరు, న్యూస్‌టుడే: రెండు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలోని డ్రెయిన్‌లలో నీటి ప్రవాహం పెరిగింది. కొవ్వలి డ్రెయిన్, మొండికోడు డ్రెయిన్‌లలో నీటి ప్రవాహం పెరిగింది. సీతంపేట కాలువ పరిసర ప్రాంతాల్లో పడిన వర్షంతో పాటు గుండేరు పాయ నుంచి వస్తున్న నీరు, ఆశ్రం సమీపంలోని ఎస్కేప్ ద్వారా వదిలే నీరు అంతా మొండికోడులో కలుస్తుంది. సత్యనారాయణపురం పరిసరాల్లో పడిన వర్షం నీరు కొవ్వలి డ్రెయిన్‌లో కలుస్తుంది.



పోణంగిపుంతలో అడుగంటిన నీరు

పోణంగిపుంతకు తగ్గిన నీటి ప్రవాహం

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: పోణంగి పుంత ద్వారా గోదావరి కాలువ నీరు తక్కువ స్థాయిలో ప్రవహిస్తోంది. గోదావరి కాలువకు శివారున ఉన్న పోణంగి పుంత ద్వారా ఏలూరు మండలంలోని పలు గ్రామాలకు ఈ ఏడాది జులై నుంచి గోదావరి జలాలు సరఫరా అవుతున్నాయి. అసంపూర్తి పనులతో పూర్తిస్థాయిలో నీరు సమృద్ధిగా అందక రైతులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం పుంత ద్వారా నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఏఈ హుస్సేన్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా ఎగువన గోదావరి కాలువకు నీటి విడుదలను తగ్గించటం వల్ల పుంతకు నీటి సరఫరా తగ్గిందని తెలిపారు.

మహిళలకు అక్షరాస్యత పరీక్షలు

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు మండలంలోని డ్వాక్రా మహిళలకు అక్షరాస్యత పరీక్షలు ఆదివారం నిర్వహించారు. మూడో తరగతి ఉత్తీర్ణత సాధించినట్లు ఈ పరీక్షల ద్వారా తేల్చారు. దెందులూరు, చల్లచింతలపూడి, తిమ్మనగూడెం, కొమిరేపల్లి, తదితర గ్రామాల్లో జరిగిన పరీక్షలను ఎంఈవో సత్యనారాయణ పరిశీలించారు.

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

కొవ్వలి(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం కొవ్వలిలో ఆంజనేయస్వామి ఆలయం వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పూలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.

దోమ కుట్టిందో మంచమెక్కాల్సిందే



- పెరుగుతున్న జ్వరపీడితులు
- పారిశుద్ధ్యంపై పట్టింపులేని అధికారులు



తోటగూడెం:డ్రెయిన్‌లో నిలిచిన మురుగునీరు

పెదపాడు, న్యూస్‌టుడే

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నా అది ఆచరణలో అమలు కావడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో దోమలు విజృంభించి ప్రజలను మంచాన పడేస్తున్నాయి. పెదపాడు మండలంలో 80 శాతం గ్రామాల్లో డ్రెయినేజీలు లేకపోవడం.. ఉన్నా అవి పూడిపోయి మురుగు ముందుకు కదలక దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. మేజర్ పంచాయతీ గ్రామాల్లో ఖాళీ స్థలాలు అధికంగా ఉండి వాన నీరు నిల్వ ఉండటంతో అవి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారడంతో అక్కడ ప్రజలకు దోమకాటు తప్పడం లేదు. దీంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోవడం, దోమల నివారణ చర్యలు మొక్కుబడిగా సాగడం ఈ పరిస్థితికి కారణంగా కనిపిస్తోంది. పందుల సంచారం అధికం కావడం ఖాళీ స్థలాల్లో మురుగునీరు నిల్వ ఉండటంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. ఏటా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు ప్రబలుతున్నాయి. చికిత్స కోసం రూ.వేలల్లో ఖర్చు చేయాల్సి రావడంతో పేద, మధ్యతరగతి ప్రజలు అప్పుల్లో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోతున్నారు. జ్వరాలు ప్రబలినట్లు పత్రికల్లో కథనాలు వచ్చినపుడు రెండు రోజులు హడావుడి చేస్తున్న అధికారులు ఆనక పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. అప్పనవీడు పరిధిలో డ్రెయిన్‌లు పూడికతీత పనులు చేసి మురుగును బయటకు తరలించక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిలో మరింతగా ఈ సమస్య వాహనదారులను, స్థానిక వ్యాపారులను అధికారుల తీరు మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఏపూరు, వట్లూరు, తోటగూడెం, పెదపాడు, కొత్తముప్ప్రర్రు, కొత్తూరు గ్రామాల్లో మురుగు సమస్య మరింతగా గ్రామస్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది.



వట్లూరు: ఖాళీ స్థలాల్లో నిలిచిన మురుగునీరు

దోమల ఆవాస ప్రాంతాలు ఇవే

మురుగునీటి కాల్వలు, బురదమయంగా ఉండే ఆవాస ప్రాంతాలు, నీరు నిల్వ ఉండే కుండీలు, ఖాళీ స్థలాలు, తాగేసి పడేసిన కొబ్బరి బొండాలు, టైర్లు దోమలకు ఆవాస ప్రాంతాలు. ఇవి లేకుండా తగిన చర్యలు తీసుకుంటే దోమలను దాదాపు నివారించినట్లే. దోమల నివారణకు రసాయన మందులు పిచికారి, ఫాగింగ్ చేయాలి.

నియోజకవర్గ పరిధిలో గత నాలుగేళ్లలో మలేరియా, టైఫాయిడ్, డెంగీ జ్వరాల వివరాలు ఇలా..

సంవత్సరం	డెంగీ	మలేరియా	టైఫాయిడ్
2014-15	63	44	48
2015-16	45	23	39
2016-17	18	21	62
2017-18	06	10	11

ఇప్పటి వరకు

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం. మురుగునీరు నిల్వ ఉన్న చోట దోమల నివారణకు మందును పిచికారి చేయిస్తాం. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు పంపిస్తాం. గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటాం.

-కె.మహాలక్ష్మి, ఈవోపీఆర్డీ, పెదపాడు

వానాకాలంలోనూ కరెంటు కోతలు

చాటపర్రు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: కరెంటు కోతలు లేకుండా 24 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసినా వర్షాకాలంలో కోతలు తప్పటం లేదు. వర్షాకాలంలో సాధారణంగా విద్యుత్తు సరఫరాలో కోతలు ఉండవు. అయినప్పటికి ఇటీవల కాలంలో కొద్దిపాటి వర్షాలు కురిసినా, గాలులు వీచినా తరచు విద్యుత్తు సరఫరా నిలిపివేయటం జరుగుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఏటా వార్షిక మరమ్మతులు పేరిట లక్షలాది రూపాయలు వ్యయంతో మరమ్మతులు చేపడుతున్నా, పనుల్లో నాణ్యత లోపం వల్ల కొద్దికాలానికే మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో వర్షాకాలంలో కూడా విద్యుత్తు సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా కొల్లేరు లంక గ్రామాల పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ గ్రామాల పరిధిలో చేపల చెరువులు అధికంగా ఉన్నాయి. చెరువు గట్లు మీద, చెరువుల్లో పాతిన స్తంభాలు ఒక పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఏ మాత్రం ఈదురు గాలులు వీచినా, వర్షాలు కురిసినా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వర్షాలు, గాలులకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. వర్షం కురిసి వెలిసిన తరువాత కూడా విద్యుత్తు సరఫరా చేయటం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లంక గ్రామాల్లో అసలే దోమల బెడద అధికంగా ఉండటంతో కొద్దిసేపు ఇంట్లో గాలిపంకాలు తిరగకపోతే ఇంట్లో ఉండలేని పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు సిబ్బంది కూడా గ్రామాల్లో అందుబాటులో ఉండకపోవటం వల్ల సమస్యను పరిష్కరించే వరకు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని వాపోతున్నారు. లైనుమేన్లు నగరంలో ఉండటం వల్ల అక్కడి నుంచి వచ్చి సమస్య పరిష్కరించాలంటే సమయం పడుతుందని, రాత్రి వేళల్లో అయితే మరింత దారుణంగా ఉంటుందని నివాసితులు ఆవేదనతో చెబుతున్నారు. గ్రామాల్లో సిబ్బంది అందుబాటులో ఉండి సకాలంలో సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏపీఈపీడీసీఎల్ ఏఈ రాజ్‌కుమార్ న్యూస్‌టుడేతో మాట్లాడుతూ ఇటీవల చాటపర్రు గీతాకాలనీ సమీపంలో చెట్టు పడిపోవటం వల్ల ఫైబర్‌నెట్ షార్ట్‌సర్క్యూట్ కావటంతో విద్యుత్తు సరఫరా ఏర్పడిందని, మరమ్మతులు చేసి మరుసటి రోజు విద్యుత్తు సరఫరా చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.





ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి విమ్యాక్స్2	గ్రీన్‌కార్డు
అంబిక లిటిల్	నిన్నుకోరి
అంబిక డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అంబికామినీ	ఆనబెన
సత్యనారాయణ మినీ	గౌతమ్‌నంద
సత్యనారాయణ	ఆనోంద బ్రహ్మ
సాయిబాలాజీ	జయజానకినయక
బాలాజీ	లై
క్రాంతి	నక్షత్రం

దెందులూరు

వాహనాల తనిఖీ

కలపర్రు (పెదపాడు), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై కలపర్రు టోల్ ప్లాజా వద్ద ఆదివారం వాహనాలను తనిఖీ చేసినట్లు పెదపాడు ఎస్సై కె.రామ కృష్ణ తెలిపారు. పలు వాహనాలు తనిఖీ చేయగా నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడుపుతున్న 20 మంది నుంచి రూ. 2 వేలు అపరాధ రుసుం వసూలు చేసినట్లు ఆయన వెల్లడించారు.

విజయరాయి వద్ద వర్షపు నీటి పరవళ్లు

దిగువకు పారుతున్న నీరు

విజయరాయి(పెదవేగి)న్యూస్‌టుడే

తమ్మిలేరుపై విజయరాయి వద్ద నిర్మించిన చెక్‌డ్యాం వద్ద జలకళ సంతరించుకుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు చెక్‌డ్యాం వద్ద చుక్క నీరు లేదు. రెండు రోజులు పాటు కురిసిన వర్షంతో ఎగువప్రాంతం నుంచి వచ్చిన నీటితో జలకళ సంతరించుకుంది. విజయరాయి చెక్‌డ్యాం పరిధిలో కుడి కాలువ, ఎడమకాలువ ద్వారా సాగు ఉంది. ఎడమ కాలువ కింద విజయరాయి నుంచి దెందులూరు వరకు 3,857 ఎకరాలు ఆయకట్టు ఉంది. అదే విధంగా కుడి కాలువ కింద 6,864 ఎకరాలు సాగవుతోంది. ఈ ఏడాది ఈ కాలువలు ద్వారా ఒక్క ఎకరం కూడా సాగు కాలేదు. ఈ కాలువల మీదుగా పోలవరం కుడికాలువ వెళ్లడంతో పాటు తూములు ఏర్పాటు చేశారు. దీనితో రెండు కాలువల పరిధిలో దాదాపు 9 వేలు ఎకరాల భూమి కుడికాలువ ద్వారా సాగవుతోంది. అంకన్నగూడెంలో ఏర్పాటు చేసిన షట్టరుతో దిగువ ప్రాంతంలోని పొలాలకు సాగునీరు అందుతుంది. ఈ ప్రాంతంలోనే ఎగువ ప్రాంతంలోని పొలాలకు కూడా కుడి కాలువ నీటి ద్వారా సాగు చేస్తున్నారు. ఎడమ కాలువకు సంబంధించి జానంపేట వద్ద తూమును ఏర్పాటు చేశారు. దీనితో పాటు ఇతర చోట్ల ఏర్పాటు చేసిన తూములు ద్వారా సాగునీరు అందుతుంది. దీనితో తమ్మిలేరు జలాలపై రైతులు ఆశలు వదులుకున్నారు. దీనికి తోడు తమ్మిలేరు జలాశయంలో నీరు చాలా తక్కువగా ఉండటంతో దిగువకు విడుదల చేసే నీరు గణనీయంగా తగ్గిపోయింది. బాపిరాజుగూడెం, నడిపల్లి గ్రామాల పరిధిలోని పొలాలకు ఇటీవల విడుదల చేసిన నీటిని చెరువులకు మళ్లించడం ద్వారా సాగు చేస్తున్నారు. వీటికి అదనంగా బోరు నీటిని వాడుతున్నారు. అయినా కొందరికి అందని పరిస్థితి నెలకొంది.


విజయరాయి చెక్‌డ్యాం నుంచి దిగువకు పోతున్న నీరు


చెక్‌డ్యాం లోపల సమృద్ధిగా నీరు

విజయరాయి చెక్‌డ్యాం వద్ద నీరు లేకపోవడంతో వ్యర్థాలు పెరిగిపోయాయి. ఆకతాయిలు ఈ ప్రాంతంలో మద్యం తాగడం ద్వారా గ్లాసులు, సీసాలను అక్కడ వేయడంతో వ్యర్థాలు పేరుకుపోయాయి. ప్రస్తుతం ఎగువ ప్రాంతం నుంచి కూడా నీరు రావడంతో చెక్‌డ్యాం లోపల జలకళ సంతరించుకుంది. ఎగువ నుంచి నీటితో పాటు కొట్టుకు వచ్చిన వ్యర్థాలు లోపల నిలిచిపోయాయి. కుడి, ఎడమ కాలువ గేట్లు కింది నుంచి నీరు కొద్దిగా లీకవుతుంది.

ఏలూరుకు చేరుకుంటున్న నీరు

విజయరాయి చెక్‌డ్యాం వద్దకు చేరుకున్న నీరు గేట్లపై నుంచి ప్రవహిస్తూ ఏలూరు చేరుకుంది. చెక్‌డ్యాంకు ఇరువైపులా ఉన్న కుడి, ఎడమ కాలువల గేట్లు మూసేసి ఉన్నాయి. వీటి కింద నుంచి కొద్దిపాటి నీరు లీకవుతోంది. ప్రస్తుతం ప్రధాన గేట్లపై నుంచి ప్రవహిస్తున్న నీరు తమ్మిలేరు కాలువ ద్వారా ఏలూరు చేరుకుంటుంది. ఈ నీరు కృష్ణా-ఏలూరు కాలువలో కలుస్తుంది. ఏలూరు గ్రామీణ మండలంలో సాగునీటి కొరత తీరడానికి ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుంది. విజయరాయి చెక్‌డ్యాం వద్ద నీరు చేరడంతో స్థానికులు అక్కడకు చేరి చూస్తున్నారు. కొందరు దిగువ ప్రాంతంలో స్నానాలు చేస్తున్నారు. కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. దీనిపై ఏఈ వర్మ మాట్లాడుతూ ప్రస్తుతం కాలువలకు నీటి అవసరం లేదన్నారు. అవసరమైనప్పుడు నీటిని విడుదల చేస్తామన్నారు.


రాట్నాలమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

రాట్నాలమ్మ ఆలయానికి రూ.85,943 ఆదాయం

రాట్నాలకుంట(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయానికి ఆదివారం రూ. 85,943 ఆదాయం వచ్చింది. అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఫొటోలు, లడ్డూలు, తదితర అమ్మకాలు ద్వారా ఈ మొత్తం ఆదాయం వచ్చింది. ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల విజయవెంకట భాస్కరరావు, కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్‌లు భక్తులకు సౌకర్యాలను పరిశీలించారు.

ఆలయం మూసివేత నేడు

రాట్నాలకుంట(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ అమ్మవారి ఆలయాన్ని శ్రావణ అమావాస్య సందర్భంగా ఈ నెల 21వ తేదీ ఉదయం 11 గంటలు నుంచి మూసివేయనున్నట్లు కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం అమ్మవారికి పూజలు చేసిన అనంతరం నిరవధికంగా మూయనున్నట్లు తెలిపారు. 22వ తేదీ నుంచి యథావిధిగా తెరచి ఉంచుతారన్నారు.

నవరత్నాలు సదస్సు విజయవంతం చేయాలని పిలుపు

కొండలరావుపాలెం(పెదవేగి)న్యూస్‌టుడే: నవరత్నాలపై ఏలూరులోని కండ్రికగూడెంలోని కల్యాణ మండపంలో ఈ నెల 21వ తేదీన జరిగే సదస్సుకు అంతా హాజరై విజయవంతం చేయాలని వైకాపా దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త కొఠారు రామచంద్రరావు కోరారు. వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాలపై అవగాహన సదస్సుతో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తల వివరాలు నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. దీని ద్వారా పార్టీ అధ్యక్షులు నేరుగా కార్యకర్తలతో మాట్లాడతారన్నారు. వారిచ్చే సూచనలు తీసుకుంటారన్నారు. దెందులూరు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతా తరలి రావాలన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈ సదస్సు జరుగుతుందన్నారు.


మాదల నాగేశ్వరరావు మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

విద్యుదాఘాతానికి రైతు మృతి

కొప్పులవారిగూడెం(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం కొప్పులవారిగూడెం గ్రామానికి చెందిన మాదల నాగేశ్వరరావు(53) పొలంలో విద్యుదాఘాతానికి గురై ఆదివారం మృతి చెందారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం పొలానికి వెళ్లిన ఆయన పొలంలో 11 కెవి విద్యుత్ తీగల కింద ఉన్న చెట్టు కొమ్మలను నరికే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో చేతికి, చాతీపై గాయాలయ్యాయి. చాలా సమయం వరకు ఎవరూ గుర్తించలేదు. అటుగా వెళ్తున్నవారు చూసి బంధువులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అప్పటికే మృతిచెందినట్లు గుర్తించి ఇంటికి తీసుకువచ్చారు. ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుమారులు ఇద్దరు విదేశాల్లో ఉండటంతో వచ్చిన తర్వాత అంత్యక్రియలు చేయనున్నట్లు బంధువులు తెలిపారు.

వర్షపునీటితో ఇబ్బందులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కోటేశ్వరదుర్గాపురం కాలనీని ఆనుకుని చెరువులు తవ్వకాలతో కాలనీలో వర్షపునీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు

ఆలయం తరపున కంచెలు ఏర్పాటు

రాట్నాలకుంట, రాయన్నపాలెం(పెదవేగి) న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయం పరిసరాల్లో మొక్కలు పెంపకానికి ఆలయ కమిటీ ప్రత్యేక చర్యలు చేపట్టారు. వనం మనం కార్యక్రమంలో వేసిన మొక్కలకు ఇనుప కంచెలను ఏర్పాటు చేశారు. వనం మనం కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల్లో మొక్కలను నాటారు. రాట్నాలకుంట, రాయన్నపాలెం గ్రామాల్లో రహదారులు పక్కన పండ్ల మొక్కలను నాటారు. మండలంలోని పలుచోట్ల వేసిన మొక్కలలో చాలా వరకు చనిపోయాయి. రాట్నాలమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో నాటిన మొక్కలను రక్షించడానికి ఆలయం తరపున చర్యలు చేపట్టారు. రాట్నాలకుంటలోని ఆలయ ప్రాంగణంలో, రాయన్నపాలెం, విజయరాయి మధ్య వేసిన, పెదవేగి వైపు వేసిన మొక్కలకు చుట్టూ ఇనుప కంచెలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 500 గార్డులను ఏర్పాటు చేశారు.


రాట్నాలమ్మ ఆలయం వద్ద కొబ్బరి మొక్కలకు ఏర్పాటు చేసిన కంచెలు


రాయన్నపాలెం, విజయరాయి మధ్య మొక్కలకు చుట్టూ ఏర్పాటు చేసిన రక్షణ కంచెలు

ప్రతీ మొక్కను రక్షించడానికి చర్యలు

ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో వేసిన ప్రతీ మొక్కను రక్షించడానికి చర్యలు చేపట్టాం. రాయన్నపాలెంలో ఉన్న మొక్కలకు అక్కడివారు నీటిని పోస్తున్నారు. ఆలయ ప్రాంగణంతో పాటు పెదవేగి వైపు ఉన్న మొక్కలకు నీటిని పోసే బాధ్యత ఆలయం తరపున చేస్తున్నాం. ప్రతీ మొక్కను రక్షించడానికి చర్యలు తీసుకుంటాం.

-రాయల విజయ వెంకట భాస్కరరావు, రాట్నాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు

గ్రామ దర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే:

ఖాజీగూడెం, నాయుడుగూడెం (పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడంలేదని కాలనీవాసులు తెలిపారు. మరమ్మతులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు తెలిపారు. .

పాతముప్పర్రు, జయపురం: తోటగూడెం నుంచి పునుకొల్లు వెళ్లే జడ్పీ రహదారి అధ్వానంగా తయారైందని గ్రామస్థులు తెలిపారు. రహదారిని నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచి డి.సీతారామప్రసాద్ తెలిపారు.

చాటపర్రు.. గ్రామంలోని నాయిబ్రాహ్మణకాలనీలో వీధిదీపాల సదుపాయం సరిగాలేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధిదీపాల సదుపాయం మెరుగు పరచాలని కోరుతున్నారు.

మాదేపల్లి.. మాదేపల్లి నుంచి జాలిపూడి వెళ్లే రహదారిలో చెత్త, వ్యర్థాలు పడేయటంతో వర్షాలకు కుళ్లి కంపు కొడుతున్నాయని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాసిత ప్రాంతాల్లో రహదారి పక్కన కాకుండా చెత్తను గ్రామానికి దూరంగా తరలించాలని కోరుతున్నారు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥

మార్కెట్ సమీక్ష

మార్కెట్ కూడలి (తాడేపల్లి గూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ కూరగాయలు, ఎండు చేపలు, అపరాలు. పచ్చి చేపల మార్కెట్‌కు ప్రసిద్ధి. దీంతో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజానీకం, చిన్న చిన్న వ్యాపారులు ప్రతీ ఆదివారం ఇక్కడకొచ్చి ఆయా సరుకులను కొనుగోలుచేసి తీసుకెళ్తుంటారు. ఈ వారం వాటి ధరలు కిలో రూపాయల్లో ఇలా ఉన్నాయి.

కూరగాయల ధర

పచ్చిమిర్చి	30/40
బీన్స్	80
కంద	30/40
క్యాప్సికం	80
బీర	25
పెండ్లం	40
క్యారెట్	40
గోరుచిక్కుడు	50
మామూలు చిక్కుడు	80
తెల్లవంకాయలు	30/40
చామదుంప	40
కాకర	40
అల్లం	50
బీట్‌రూట్	40
టమాట	60
క్యాబేజీ	30
బెండ	30/20
బంగాళదుంపలు	20
దొండ	30
దోస	25
ఆనబకాయ	10/15
ఉల్లి	25/30
పొట్లకాయ	10/15
కొత్తిమీర కట్ట	10
పుదీనా కట్ట	5
గోంగూర 3 కట్టలు	10
తోటకూర 3 కట్టలు	10
పాలకూర 3 కట్టలు	10
బచ్చలకూర 3కట్టలు	10
మెంతికూర 3 కట్టలు	10
చుక్కకూర 3 కట్టలు	10

అపరాల ధర

కందిపప్పు	100
వెల్లుల్లి	100
వేరుశెనగగుళ్లు	120
చింతపండు	100
ధనియాలు	120
మెంతులు	120
పంచదార	42
పసుపుకొమ్ములు	120
పెసరపప్పు	90
పొద్దుతిరుగుడునూనె	90
వేరుశెనగ నూనె	90
మినపప్పు	90
జీలకర్ర	240
ఆవాలు పెద్దవి	70
ఆవాలు చిన్నవి	110
పామాయిల్	70
బెల్లం	50/55
ఎండుమిర్చి కారం	80/100
ఎండుమిర్చి పచ్చడి	220/250

ఎండు చేపల ధర

పండుగప్ప	వెయ్యి
ఎర్రరొయ్యలు	1200/1300
గొరసలు	200
మట్టగుడసలు	400
సావిడాలు	200
కొర్రమేను	800
ఖానాగంతులు	200
బొమ్మిడాలు	200
తెల్లరొయ్యలు	200
మెత్తలు	500

పచ్చిచేపల ధర

చేపలు	120
రొయ్యలు	200
పీతలు	200
చుక్కపీతలు	150
కొర్రమేను	400
కట్టిపరిగలు	120
పిత్తపరిగలు	50
బొమ్మిడాలు	450
నత్తలు	300



నూతనంగా ఎన్నికైన సంఘ కార్యవర్గం

తెలుగు భాష అభ్యున్నతికి సమష్టి కృషి

ఏలూరు సాంస్కృతిక న్యూస్‌టుడే: తెలుగు భాష అభ్యున్నతికి సమన్వయంతో పటిష్ట కార్యాచరణ చేపడతామని తెలుగు రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నున్నా అంజారావు తెలిపారు. ఏలూరు గ్జేవియర్‌నగర్‌లో ఆదివారం సంఘం కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు. ప్రముఖ రచయిత డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఉపాధ్యక్షులుగా కోసూరి గాంధీ, కానూరి బదరీనాథ్, ప్రధాన కార్యదర్శిగా నాగాస్త్ర, సంయుక్త కార్యదర్శులుగా దేవరకొండ వెంకటేశ్వర్లు, ఎస్‌కే సుభాన్‌అలీ, కోశాధికారిగా బండికట్ల రవికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎల్.ప్రకాశరావులు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా లంకా వెంకటేశ్వర్లు, పుష్పరాజ్, మెట్టా నాగేశ్వరరావు, జుజ్జూరి వేణుగోపాల్, ఎస్ఆర్ సత్యవతి, ఎస్వీ రామశాస్త్రి ఎన్నికయ్యారు. ఈ నెల 29న మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.



మాట్లాడుతున్న ఎంపీ మాగంటి బాబు

ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు కృషి చేయాలి

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు అన్నారు. ఏలూరులో ఆదివారం నిర్వహించిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల్లో అధిక శాతం ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి వీరిని ఆదుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖంగా ఉన్నారన్నారు. దీనికోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర సినీ, టెలివిజన్, రంగస్థల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అంబికా కృష్ణను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య ప్రముఖులు అంబికా రాజా, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావు, ఏలూరు అర్బన్ అధ్యక్షుడు వాసవీ సుబ్బారావు, ఉపాధ్యక్షుడు గమిని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఉపాలయమైన లక్ష్మీపురం సంతాన జగన్నాథ వేణుగోపాల స్వామి ఆలయంలో ఈనెల 17 నుంచి ప్రారంభమైన పవిత్రోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ త్రినాథరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

17.3 మి.మీ. సగటు వర్షపాతం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 17.3 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి బాలకృష్ణ తెలిపారు. మండలవారీగా వివరాలు (మిల్లీమీటర్లలో) ఈ విధంగా ఉన్నాయి. జీలుగుమిల్లి- 41.8, బుట్టాయిగూడెం- 25.6, పోలవరం- 26.0, తాళ్లపూడి- 53.8, గోపాలపురం- 33.4, కొయ్యలగూడెం- 47.2, జంగారెడ్డిగూడెం- 65.2, టి.నరసాపురం- 56.2, చింతలపూడి- 25.0, లింగపాలెం- 4.2, కె.కోట- 30.2, ద్వారకాతిరుమల- 32.2, నల్లజర్ల- 19.4, దేవరపల్లి- 30.4, చాగల్లు- 14.4, కొవ్వూరు- 8.4, నిడదవోలు- 12.4, తాడేపల్లిగూడెం- 5.2, ఉంగుటూరు- 9.2, భీమడోలు- 7.2, పెదవేగి- 36.2, పెదపాడు- 4.4, ఏలూరు- 6.2, దెందులూరు- 18.6, నిడమర్రు- 11.4, గణపవరం- 7.6, పెంటపాడు- 6.4, తణుకు- 7.2, ఉండ్రాజవరం- 4.8, పెరవలి- 5.0, ఇరగవరం- 5.2, అత్తిలి- 6.4, ఉండి- 9.4, ఆకివీడు- 12.0, కాళ్ల- 8.0, భీమవరం- 7.8, పాలకోడేరు- 10.8, వీరవాసరం- 10.0, పెనుమంత్ర- 6.2, పెనుగొండ- 7.2, ఆచంట- 9.2, పోడూరు- 9.6, పాలకొల్లు- 10.0, యలమంచిలి- 9.4, మొగల్తూరు- 8.6, కుక్కునూరు- 22.4, వేలేరుపాడు- 12.6.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)


(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -84, రిటైల్ ధర -99, చికెన్ విత్ స్కిన్ - 139, చికెన్ స్కిన్‌లెస్ - 163

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,000
పాత కాయ చిన్నసైజు	8,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,300
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.100
బొచ్చె	– రూ.110
మోసు	– రూ.60
ఫంగస్	– రూ.58
కొర్రమేను	– రూ.450
పండుగొప్ప	– రూ.500
పీతలు	– రూ.600

వెనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ.700
30 కౌంటు	– రూ.430
40 కౌంటు	– రూ.390
50 కౌంటు	– రూ.340
60 కౌంటు	– రూ.330
70 కౌంటు	– రూ.280
80 కౌంటు	– రూ.270
90 కౌంటు	– రూ.260
100 కౌంటు	– రూ.230



వసతి.. రూ.500: అక్టోబరు 31 నుంచి డిసెంబరు 13 వరకు ఖాళీలున్నాయి.

రూ.100: అక్టోబరు 31 నుంచి డిసెంబరు 13 వరకు ఖాళీలున్నాయి.

రూ.50: ఖాళీలు లేవు.

శ్రీనివాసం(రూ.200): అక్టోబరు 10 నుంచి 12 వరకు, 16, 18 23 నుంచి డిసెంబరు 17 వరకు ఖాళీలున్నాయి.

దర్శనం.. రూ.300 (శీఘ్ర దర్శనం): ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 1 వరకు, 4, 6 నుంచి 18 వరకు, 20, 21, 22, 25, 26, 28, అక్టోబరు 2 నుంచి 5 వరకు, 9 నుంచి 13 వరకు, 15 నుంచి నవంబరు 30 వరకు ఖాళీలున్నాయి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు ఏలూరు: 08812-232073
ప్రతి మంగళవారం సెలవు వెబ్‌సైట్: www.ttdsevaonline.com

గోదావరి చెంతా లోలోపలికి..

(మొదటిపేజీ తరువాయి) అడుగంటిపోతున్నాయో.. కాదు కాదు పీల్చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

గోదావరి చెంత.. కలుషితం చింత

జిల్లాలో 94 కిలోమీటర్ల పొడవున గోదావరి నది ప్రవహిస్తుంది. గోదావరికి సంబంధించిన ప్రధాన, ఉప కాలువలు 1166 కిలోమీటర్లు ప్రవహించి తాగు, సాగునీటిని అందిస్తున్నాయి. జిల్లాలో ఎటు చూసినా నీరు కనిపించినా తాగేందుకు పనికిరాకుండా పోవడానికి మానవ తప్పిదాలే కారణం. ఆక్వా చెరువుల్లోని వ్యర్థాలు, పట్టణాల్లోని మురుగు, గ్రామాల్లోని చెత్త, పరిశ్రమల వ్యర్థాలన్నీ గోదావరి కాలువల్లోకి వదిలేయడంతో ఆ నీరు తాగేందుకు పనికి రాకుండాపోతోంది. ఇదే అదునుగా నీటి విక్రయ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. భూగర్భ జలాలను పీల్చేస్తూ డబ్బా నీరు రూ.20కి విక్రయిస్తూ సొమ్ములు చేసుకుంటున్నా కనీసం వాటిని పరిశీలించేవారే కరవయ్యారు. దాంతో నీటి వ్యాపారానికి అడ్డుకట్ట లేకుండా పోతుండగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

జిల్లాలో పరిశీలిస్తే..

జిల్లా జనాభా	: 39.90 లక్షలు
రోజూ అవసరమైన నీరు	: 41.50 కోట్ల లీటర్లు
నీటి ఎద్దడి ఎదుర్కొనే గ్రామాలు	: 370
సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు	: 27
రక్షిత మంచినీటి పథకాలు	: 1810
చేతి పంపులు	: 3453
మినీ రక్షిత మంచినీటి పథకాలు	: 558
ఏటా నీటి సరఫరాకు చేసే ఖర్చు	: రూ.28 కోట్లు
వేసవిలో అదనపు ఖర్చు	: 4.38 కోట్లు

ఎటు చూసినా ఎద్దడే..

జిల్లాలోని 370 గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి పొంచి ఉంటుంది. ఇందుకు కారణం భూగర్భ జలాలు అందుబాటులో లేకపోవడమే. మెట్ట ప్రాంతాలైన జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, కామవరపుకోట, పెదవేగి, చింతలపూడి, లింగపాలెం, ద్వారకాతిరుమల తదితర మండలాల్లో బోర్లలో నీరందని పరిస్థితి. డెల్టా ప్రాంతాలైన నరసాపురం, మొగల్తూరు, భీమవరం, పాలకొల్లు, నిడదవోలు, కాళ్ల, ఉండి, పాలకోడేరు, ఆచంట, పెనుగొండ, ఆకివీడు తదితర మండలాల్లో కాలువ నీరు కలుషితం కావడంతో తాగేందుకు పనికిరాకుండా పోతోంది. పల్లెల్లో 25.50 లక్షల మంది, పట్టణాల్లో 14.40 లక్షల మంది ఉండగా - ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రతి మనిషికి రోజుకు 135 లీటర్లు సరఫరా చేయాల్సి ఉంది. భూగర్భ జలాలు తగ్గిపోవడం, గోదావరి నీరు కలుషితం కావడంతో 70 లీటర్లు మాత్రమే అందిస్తున్నారు. వాటిని వాడకానికి ఉపయోగిస్తూ తాగేందుకు కొనుగోలు చేసుకుంటున్నారు.

పంటలకూ అందదు

అడుగంటుతున్న జలాలతో తాగేందుకే కాదు పంటలకు నీరందని పరిస్థితి నెలకొంది. మెట్ట మండలాల్లో ప్రధానంగా వర్జీనియా పొగాకు, మొక్కజొన్న, ఉద్యాన పంటలకు వేసవిలో నీరందక ఎండిపోతాయి. ఫిజియోమీటర్ల ఆధారంగా నమోదైన వివరాలను బట్టి 2015లో 20 మీటర్ల కంటే లోతున భూగర్భ జల నిల్వలు నమోదైన మండలాలను పరిశీలిస్తే కొయ్యల గూడెం, చాగల్లు, ద్వారకాతిరుమల, నల్లజర్ల, ఏలూరు, దెందులూరు మండలాలు ఉన్నాయి. ఇదే మండలాల్లోని పలు ప్రాంతాల్లో ప్రస్తుతం 70 మీటర్ల దిగువన కూడా భూగర్భ జలం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

గ్రామాల్లోనూ నీటి విక్రయాలు

జిల్లాలో ఎక్కడ చూసినా ఆటోలు, మినీ వాహనాల్లో కనిపించేవి మంచినీటి విక్రయ డబ్బాలే. పట్టణాలకే పరిమితమైన నీటి విక్రయాలు నేడు గ్రామాలకు విస్తరించాయి. భూగర్భం నుంచి నిత్యం లక్షల కిలో లీటర్ల నీటిని తోడేస్తుండటంతో భూమాత వట్టి పోతోంది. మరోవైపు నిబంధనలు పక్కనపెట్టి చిన్న గదిలో రూ.లక్ష నుంచి రూ.1.5 లక్షలతో నీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసి నిత్యం రూ.లక్షల్లో నీటి విక్రయాలు చేస్తున్నారు.

అనుమతులున్నవి 12 మాత్రమే

భారతీయ ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) గుర్తింపు పొందాలి. వారి నిబంధనలు పాటిస్తున్నట్లు గుర్తింపు పత్రం పొందాలి. ఇలా ధ్రువీకరణ పొందిన ప్లాంట్లు కేవలం 12 మాత్రమే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 2100 అనుమతి లేనివి ఉన్నట్లు చెబుతున్నారు. ఇటీవల కాలంలో మరిన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఒక ప్లాంటుకు ఐఎస్ఐ గుర్తింపు పొందాలంటే రూ.10 లక్షల ఖర్చు అవుతుంది. దానిని తప్పించుకోవడంతో పాటు భూగర్భ జలాలు పీల్చేస్తున్నా ప్రభుత్వానికి పైసా చెల్లించడం లేదు. అలాగే బోరు వేయాలంటే వాల్టా చట్టం ప్రకారం అనుమతి తీసుకోవాలి. లేదంటే రూ.లక్ష జరిమానా, క్రిమినల్ కేసు నమోదు చేయాలి. జిల్లాలో ఇలాంటివేమీ జరగడం లేదు.

40 శాతానికి పైగా వృథా

ఆకివీడు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' పథకాలు 184 ఉన్నాయి. వీటిలో గంటకు 250 లీటర్లు నీటిని శుద్ధి చేసే సామర్థ్యం గల కేంద్రాల నుంచి 500, వెయ్యి, రెండు వేల లీటర్లు గలవి ఉన్నాయి. ఈ కేంద్రాలతో పాటు అన్ని కేందాల్లో 100 లీటర్ల నీటిని శుద్ధి చేయాలంటే సుమారు 40 లీటర్లకు నీరు పైగా వృథా అవుతుంది. ఆ నీటిని కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి వాటిలోకి మళ్లించాలి. తద్వారా భూగర్భజలాలు పెంపునకు తోడ్పడాలి. కానీ ఎక్కడా అలా జరగడం లేదు.

జిల్లాలో ఎన్టీఆర్ శుద్ధి జల కేంద్రాలు ఇలా

250 లీటర్ల సామర్థ్యం	: 8
500 లీటర్ల సామర్థ్యం	: 35
1000 లీటర్ల సామర్థ్యం	: 115
2000 లీటర్ల సామర్థ్యం	: 26
మెట్ట ప్రాంతం	: 31
డెల్టా ప్రాంతం	: 153

అనుమతి లేని వాటిని గుర్తిస్తాం

భూగర్భ జలాలను పొదుపుగా వాడుకోవాలి. లేకుంటే వర్షం కురిసే వరకు ఖాళీ భర్తీ కాదు. జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితి మెరుగుపరిచేందుకే చర్యలు తీసుకుంటున్నాం. అనవసరంగా భూగర్భ జలాలు ఉపయోగిస్తుండటంతో వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న నీటి విక్రయ కేంద్రాలను గుర్తించి సంబంధిత విభాగ అధికారులకు అప్పగిస్తాం.

- అమరేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

గోదావరిలో యువకుడి గల్లంతు

కొవ్వూరు నేరవిభాగం, న్యూస్‌టుడే: దైవ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో గోష్పదక్షేత్రంలో గోదావరి స్నానానికి దిగిన యువకుడు గల్లంతయ్యాడు. బంధువులు, పోలీసుల వివరాల ప్రకారం గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం విజ్ఞాన పురం గ్రామానికి చెందిన కనపర్తి సురేంద్ర(20) సుమారు 25మంది గ్రామస్థులతో తీర్థ యాత్రల నిమిత్తం బయలు దేరారు. శనివారం రాత్రి గౌరీపట్నంలో మేరిమాత దర్శనం అనంతరం ఆదివారం తాళ్లపూడి మండలం వేగేశ్వర పురానికి చెందిన మేరీమాత ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఇంటికి వెళ్తూ గోష్పదక్షేత్రంలోని గోదావరి నదిలో స్నానానికి దిగారు. సురేంద్రతో పాటు పసల రోమన్ తదితరులు సమీపంలో స్నానం చేస్తున్నారు. గోదావరి వడి అధికంగా ఉండడంతో సురేంద్ర ఈత వచ్చినా ప్రమాదానికి గురయ్యాడు. గమనించిన రోమన్, సురేంద్రను రక్షించే ప్రయత్నం చేశాడు. ఇంతలో అక్కడే స్నానం చేస్తున్న మాదాను అనసూర్య తన చీరను అందించింది. చీర సహాయంతో రోమన్ బయటపడగా సురేంద్ర జారిపోయాడు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సీఐ పి.ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎస్.జాన సతీష్‌లు సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు 6.30 నిమిషాల వరకూ గాలించినా సురేంద్ర లభ్యం కాలేదు. అగ్నిమాపకాధికారి కౌరు సత్యానందం ఆదేశాల మేరకు జీఎన్.సుబ్రహ్మణ్యం, కె.వెంకటేశ్వరరావు, కె.గంగరాజు, సుధాకర్‌లు గాలించిన వారిలో ఉన్నారు. సురేంద్ర తన తండ్రి నాగేశ్వరరావుతో పాటు రిక్షా కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వివాహ వయస్సుకు వచ్చిన సురేంద్ర గల్లంతు గ్రామస్థులను శోక సంద్రంలో ముంచింది.



గాలింపు చేపడుతున్న అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు

ఒక క్లిక్‌తో సమగ్ర సమాచారం!

(మొదటిపేజీ తరువాయి) అసోసియేట్స్ ఆర్కిటెక్ట్స్ అండ్ కన్సల్టెంట్‌కు అప్పగించారు. తణుకు పట్టణంలో రెవెన్యూ వివరాలు, ఇంటి సంఖ్యలు సరిగా లేవు. జీఐఎస్ మ్యాపింగ్‌లో భాగంగా ఆస్తి పన్నుల వివరాలు, విద్యుత్తు బిల్లులు, ఇంటి కొలతలు, ప్లాను, ఫోన్ నెంబరు, స్థల విస్తీర్ణం, ఇంటి యజమాని పేరు, అద్దె ఇల్లా.. సొంతదా వంటి వివరాలను పట్టణ ప్రణాళికా విభాగం, రెవెన్యూ సిబ్బంది, ఆర్వీ సంస్థ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారు. అనంతరం అంతర్జాలంలో రెవెన్యూ డేటా అప్‌డేట్ సర్వే(ఆర్‌డీయుఎస్ యాప్)లో పొందుపరుస్తారు. ఆపై డిజిటల్ ఇంటి నెంబర్లను అమర్చుతారు. వీధికి, పట్టణానికి, జిల్లాకు, రాష్ట్రానికి ఒక్కో కోడ్ చొప్పున కేటాయిస్తారు. ఇలా కోడ్‌ను ఎంపిక చేసుకొని అంతర్జాలంలో ఇంటి సంఖ్యతో వెతికితే పూర్తి సమాచారం వస్తుంది.

తొలగనున్న ఇబ్బందులు

ప్రస్తుతం పట్టణాల్లో ఇళ్ల నెంబర్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఉదాహరణకు 2-2-3 డోర్ నెంబరు ఉన్న ఇల్లు ఒక వీధిలో ఉంటే 2-2-4 మరో వీధిలో ఉంటుంది. ఈకారణంగా ఆస్తి పన్నులు, విద్యుత్తు బిల్లులు, ఓటర్ల జాబితా వంటి విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే మున్సిపల్ సిబ్బంది తమ విధులు నిర్వహించడానికీ కొన్ని సందర్భాల్లో ఆటంకం ఎదురవుతోంది. సర్వే అనంతరం ఇబ్బందులు తొలగే అవకాశం ఉంది.

ఏడు బృందాలు

తణుకు పురపాలక సంఘ పరిధిలో 94 వేల జనాభా ఉండగా సుమారు 18 వేల ఎస్సెస్‌మెంట్లు ఉన్నాయి. సుమారు 26 వేల కుటుంబాలున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ సిబ్బందితో పాటు ఆర్వీ సంస్థ సభ్యులు ఏడు బృందాలుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారు. బృందాలు ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి కొలతలు, ఆధార్, రేషన్ వంటి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. రోజుకు 30 ఇళ్లు చొప్పున సర్వే చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

ప్రజలు సహకరించాలి

సిబ్బంది తమ ఇళ్లకు వచ్చినప్పుడు అన్ని వివరాలను ఇచ్చి ప్రజలు సహకరించాలి. సర్వే పూర్తయితే ఆకర్షణీయ డోర్ నెంబరు వస్తుంది. తద్వారా జిల్లాలో ఆకర్షణీయ పట్టణం, అభివృద్ధి చెందిన పట్టణంగా పరిగణిస్తారు.


- జి.సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్, తణుకు

విజ్ఞానంలో విహరిద్దాం.. విజయం సాధిద్దాం..!



సైన్స్‌పై అభిమానం.. ఆసక్తి కలిగి.. మంచి ఫలితాలు సంపాదించిన ఉన్నత విద్యావంతులకు కిషోర్ వైజ్ఞానిక ప్రోత్సాహక యోజన (కేవీపీవై) ఆర్థిక భరోసా కల్పిస్తోంది. ఆ రంగంలో ప్రతిభాపాటవాలు చూపేందుకు పరిశోధనలు చేయాలని భావించే ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది. బేసిక్ సైన్స్ కోర్సులు చదువుతున్న విద్యార్థుల వెన్నుతట్టేందుకు ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి కేవీపీవై ప్రకటన వెలువడింది. ఈ ఉపకార వేతనాలకు అర్హులను రాతపరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులకు డిగ్రీ స్థాయిలో నెలకు రూ.5వేలు, పీజీ స్థాయిలో నెలకు రూ.7వేలు చొప్పున అందజేస్తారు. దీనికి సంబంధించిన వివరాలు మీ కోసం..

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే



సైన్స్ విద్యార్థులకు కేవీపీవై ఆర్థిక భరోసా

నెలకు రూ.5వేలు నుంచి రూ.7 వేల వరకు ప్రోత్సాహకాలు

వచ్చే నెల 5న విజయవాడ, విశాఖపట్నంలో రాత పరీక్షలు



అర్హత

ప్రస్తుతం జూనియర్ ఇంటర్, సీనియర్ ఇంటర్, బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రాత పరీక్ష కోసం విద్యార్హతను బట్టి మూడు దశలుగా ఎస్‌ఏ, ఎస్‌ఎక్స్, ఎస్‌బీగా విభజించారు.

ఎస్‌బీ

ప్రస్తుత విద్యాసంవత్సరం సైన్స్ విషయంలో ప్రథమ సంవత్సరం డిగ్రీ చదువుతున్నవారు ఎస్‌బీ సమూహంలోకి వస్తారు. వీరు సైన్స్ పాఠ్యాంశాల్లో 60 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

ఎస్‌ఎక్స్

ప్రస్తుత విద్యాసంవత్సరం సైన్స్ విషయంలో సీనియర్ ఇంటర్ చదువుతున్నవారు అర్హులు. వీరిలో పదో తరగతిలో గణితం, సైన్స్ విషయాల్లో 80 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 70 శాతం మార్కులు సాధించి ఉండాలి. అదేవిధంగా సైన్స్ విషయంలో కనీసం 60 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 50 శాతం మార్కులతో ఇంటర్ పూర్తి చేయాలి. దీంతోపాటు 2018-19 విద్యాసంవత్సరంలో సైన్స్ కోర్సుల్లో చేరాల్సి ఉంటుంది.

ఎస్‌ఏ

2017-18 విద్యాసంవత్సరంలో సైన్స్ సబ్జెక్టుల్లో భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, గణితం, జీవశాస్త్రంలో జూనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఈ సమూహంలోకి వస్తారు. పదో తరగతిలో గణితం, సైన్స్ అంశాల్లో కనీసం 80 శాతం మార్కులు సాధించినవారు రాత పరీక్షకు అర్హులు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు 70 శాతం మార్కులు పొందినవారై ఉండాలి. దీంతోపాటు 2019 -20 విద్యాసంవత్సరంలో బేసిక్ సైన్సెస్ (బీఎస్సీ, బీస్టాట్, బీమ్యాథ్స్, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్) కోర్సుల్లో చేరితేనే ఈ ఉపకార వేతనం వర్తిస్తుంది. జాతీయస్థాయిలో జరిగే సైన్స్ శిబిరాలకు ఆహ్వానిస్తారు. వారి ప్రయాణ ఖర్చులను కేవీపీవై భరిస్తుంది.



కేవీపీవై ఆన్‌లైన్ వెబ్‌సైట్ ముఖచిత్రం

ఆన్‌లైన్ నమోదు ఇలా

పై అర్హతలు కలిగిన విద్యార్థులు ఈనెల 23లోగా www.kvpyiiseernet.in అనే వెబ్‌సైటులో విజిట్ ఫర్ అప్లికేషన్ పోర్టల్‌లో ఫర్ కేవీపీవై2017 టెస్ట్ క్లిక్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అభ్యర్థులు వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.500 ఫీజు చెలించాలి. నమోదైన అభ్యర్థులు నవంబర్ 5న విశాఖపట్నం, విజయవాడలలో జాతీయస్థాయిలో జరిగే రాత పరీక్షకు హాజరు కావాలి. రాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ముఖాముఖి నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఫెలోషిప్‌కు ఎంపికైన వారికి డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ పీజీ మొదటి సంవత్సరం నుంచి మూడో సంవత్సరం పూర్తయ్యేవరకు నెలకు రూ.5 వేలు అందజేస్తారు. దీంతోపాటు కంటింజెన్సీ గ్రాంటు కింద ఏడాదికి రూ.20 వేలు చొప్పున మంజూరు చేస్తారు. అదేవిధంగా ఎమ్మెస్సీలో రెండేళ్లపాటు, ఇంటిగ్రేటెడ్ పీజీలో నాలుగు, ఐదేళ్లలో నెలకు రూ.7 వేలు చొప్పున అందజేస్తారు. ఈ రెండేళ్లలో ఏడాదికి రూ.20 వేలు కంటింజెన్సీ గ్రాంటు ఇస్తారు.

ఉపకారవేతనం కొనసాగాలంటే

ప్రతి సంత్సరం అకడమిక్‌గా మంచి ప్రతిభ చూపితేనే ఈ ఉపకార వేతనం తర్వాత విద్యాసంవత్సరంలో కొనసాగుతుంది. లేదంటే ఆ విద్యాసంవత్సరానికి ఉపకారవేతనం మార్పు చేస్తారు. ప్రతి విద్యాసంవత్సరంలో సైన్స్ సబ్జెక్టులో కేవలం తొలి ప్రయత్నంలోనే కనీసం 60 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 50 శాతం మార్కులు సాధించాలి. ఇలా సాధించినవారే తర్వాత సంవత్సరం ఉపకారవేతనం పొందడానికి అర్హులు.

ప్రకృతి వరం.. పర్యాటక మణిహారం

ప్రకృతి ప్రేమికులకు వరం పేరుపాలెం తీరం. రహదారులకు ఇరువైపులా స్వాగతం పలుకుతున్నట్లుండే పచ్చని సరివి, కొబ్బరి తోటలు.. తీరానికి ఫర్లాంగు దూరంలో ఉండగానే వీచే చల్లని గాలులతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారి ప్రయాణ అలసట మాయం.. ఉవ్వెత్తున ఎగసిపడుతూ భూమాత పాదాలను తాకి వెనకకు మరలే కడలి కెరటాలు.. ప్రపంచానికి వెలుగునిచ్చే రవి సముద్రగర్భం నుంచి ఉద్భవిస్తున్నట్లుగా ఉండే సూర్యోదయం.. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పడిన శ్రమను మరచిపోవడానికి విశ్రాంతినిస్తూ తిరిగి సముద్రగర్భంలోకి మరలిపోయే సూర్యాస్తమయం సన్నివేశాలు ఈ తీరంలో సందర్శకుల సంఖ్యను నానాటికీ పెంచుతోంది. కొరవడిన మౌలిక వసతులు మాత్రం సందర్శకులను వెక్కిరిస్తున్నాయి. నిత్యం వృత్తి ఉద్యోగాల్లో క్షణం తీరకలేకుండా ఉండే వారు సేదతీరేందుకు.. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆహ్లాదంగా గడిపేందుకు సరైన వసతులు లేక సగం సంతోషాలతోనే తిరిగి వెళుతున్నారు. అతిథిగృహాలు నిర్మించి.. మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే సందర్శకుల సంఖ్య మరింత హెచ్చుతుంది.

మొగల్తూరు, న్యూస్‌టుడే



తీరంలో పుణ్యస్నానాలకు వచ్చిన పర్యాటకులు (పాతచిత్రం)

నరసాపురం నియోజకవర్గంలో 19 కిలోమీటర్ల మేర సముద్రతీరం ఉంది. పేరుపాలెం సౌత్, కేపీపాలెం సౌత్ గ్రామాల్లో ఆరు కిలోమీటర్ల మేర విస్తరించిన తీరం పర్యాటకుల రాకకు అనుకూలం. తీరం వెంట ఉన్న కొబ్బరితోటల్లో పర్యాటకులు సేదతీరుతుంటారు. సహపంక్తి భజనాలు అక్కడే ముగిస్తారు. సముద్రం నుంచి వీచే చల్లనిగాలులు పర్యాటకులను ఆహ్లాదపరుస్తాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఇసుక తిన్నెల్లో నడక నేర్చిన చిన్నారుల దగ్గరనుంచి వయస్సుమీద పడ్డ వృద్ధుల వరకూ ఆటపాటలతో ఆహ్లాదంగా గడుపుతారు. పలువురు సముద్ర అలల్లో స్నానాలు ఆచరిస్తుంటారు.

కాలుష్యానికి దూరంగా..

ఇక్కడకు వచ్చే పర్యాటకులు ప్రకృతికి దగ్గరగా గడపవచ్చు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు లేవు. పట్టణప్రాంతాలనుంచి వచ్చే వ్యర్థాలు దరిచేరవు. పర్యాటకులు వినియోగించి వదిలివేసే ప్లాస్టిక్ వ్యర్థాలు మినహా ఇక్కడంతా ఆహ్లాదంగా ఉంటుంది.

ఏటా లక్షల్లో పర్యాటకులు..

ప్రతీ సంవత్సరం 20 లక్షలమంది వరకూ పర్యాటకులు, పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు వస్తున్నట్లు ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రతీరోజూ రెండు వేలనుంచి నాలుగువేల వరకూ పర్యాటకులు ఇక్కడకు వస్తున్నారు. శని, ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాల్లో అయిదు వేల నుంచి పదివేల వరకూ వస్తుంటారు. కార్తీక మాసంలో పది లక్షల మంది వరకూ తీరానికి తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించడం, వనసమారాధనలు నిర్వహిస్తున్నారు. ఏసుప్రభు శ్రమకాల దీక్ష (ఈస్టర్) ముగింపు సందర్భంగా ఏటా గుడ్‌ఫ్రైడే రోజు రాత్రి తీరంలో ఉన్న వేళాంకణిమాతను దర్శించుకుని సముద్రస్నాం చేయడానికి ప్రతి సంవత్సరం లక్ష మంది పైబడి క్రైస్తవ సోదరులు తరలివస్తారు. పలు సినిమాల చిత్రీకరణలు కూడా జరిగాయి.

దీపకాంతులు దూరం

గతంలో సంజయ్‌జాజు కలెక్టర్‌గా ఉన్న సమయంలో తీరంలో విద్యుద్దీపాలను ఏర్పాటుచేశారు. దీంతో రాత్రి సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి తీరానికి వచ్చే వారికి సౌకర్యవంతంగా ఉండేది. అనంతరం వాటిని పట్టించుకోలేదు. దీంతో స్థంబాలు, లైన్లు శిథిలమయ్యాయి.

సౌకర్యాలు లేవు..

బీచ్‌లో గతంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఒక అతిథిభవనం నిర్మించారు. దాన్ని ఇటీవల ఆధునికీకరరించారు. ఇంకా వినియోగంలేక తీసుకురాలేదు. వినియోగంలోకి వచ్చినా అది అధికారులకే పరిమితం. కూర్చునేందుకు రెండు చిన్న భవనాలు ఉన్నాయి. అది కూడా పదిమందికి మించి నిలబడలేరు. సుమారు ఏడేళ్లక్రితం కనకదుర్గాబీచ్‌లో చేపట్టిన అతిథి భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో ఇటీవల నిధులు మంజూరు చేయడంతో నిర్మాణం పూర్తయ్యింది. దానికి విద్యుత్తు సౌకర్యంలేక ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడ వసతి సౌకర్యంలేకపోవడంతో పర్యాటకులు ఎండావానలకు తలదాచుకోవడానికి సౌకర్యాలు లేవు. దీంతో ఎంత దూరం నుంచి వచ్చినా సాయంత్రానికి తిరుగుముఖం పట్టాల్సిందే.

నిర్మాణంలో రిసార్టు..

రాష్ట్రం ప్రభుత్వం బీచ్‌లో రిసార్టు నిర్మాణానికి రూ.1.50కోట్లు మంజూరు చేసింది. ఇటీవల గుత్తేదారు నిర్మాణ పనులు ప్రారంభించారు. మరో రెండు నెలల్లో పనులు పూర్తవుతాయని పర్యాటక అభివృద్ధి శాఖాధికారులు తెలియజేస్తున్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు కరవు... గతంలో నిర్మించిన మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. స్నానం చేసిన మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు లేవు.

ప్రమాద హెచ్చరికలు అంతంత మాత్రమే..

ఈ ప్రాంతంలో సముద్ర అలలు ప్రమాదకరం. దీంతో ఏటా ప్రమాదవశాత్తు మృతిచెందిన వారు పదుల సంఖ్యలో ఉంటారు. కళ్ళెదుటే కొట్టుకుపోతున్నా రక్షించేందుకు తగిన ఏర్పాట్లు లేవు. గజ ఈత గాళ్ళను కార్తీకమాసంలో అరకొరగా పెడుతున్నారు. మిగిలిన రోజుల్లో అదీ లేదు. ప్రమాద హెచ్చరిక బోర్డులు అంతంత మాత్రమే. పర్యాటకులు ఏయే ప్రాంతాల్లో ఎంతలోతువరకూ వెళ్ళొచ్చు, ఎక్కెడెక్కడ ప్రమాదకర ప్రాంతాలు ఉన్నాయి తదితర వివరాలు తెలియజేసే హెచ్చరిక బోర్డులు లేవు. పర్యాటకులు ఒడ్డునుంచి నాలుగు మీటర్ల లోతువరకూ మాత్రమే వెళ్ళవచ్చు. అంత కంటే లోతుకు వెళితే ప్రమాదం. ఇక్కడ అలలు ప్రమాదకరంగా ఉంటాయి. ప్రవాహ వేగానికి స్నానం చేసేవారు లోనికి కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. హెచ్చరిక బోర్డులను తాత్కాలికంగా ఏర్పాటుచేశారు. అవి తరచూ చిరిగిపోతున్నాయి. గత ఐదేళ్ళకాలంలో సుమారు 40మంది పైబడి ప్రమాదవశాత్తు లోనికి కొట్టుకువెళ్ళి మృత్యువాత పడ్డారు. అందరూ యువకులే కావడం గమనార్హం.



కేపీపాలెంబీచ్‌లో ఉన్న వేళాంకణిమాత ఆలయం



బీచ్‌లో సినిమా చిత్రీకరణలో హీరో శ్రీకాంత్ (పాతచిత్రం)



విద్యుత్తుసౌకర్యంలేక ప్రారంభానికి నోచని అతిథి భవనం

ఆధ్యాత్మికపరంగా..

కేపీపాలెం, పేరుపాలెం తీరం ఆధ్యాత్మికంగా కూడా అభివృద్ధి చెందాయి. కనకదుర్గా బీచ్‌లో 55 అడుగుల ఎత్తుతో ఏర్పాటుచేసిన అభయాంజనేయస్వామి విగ్రహం, షిర్డీసాయిబాబా ఆలయం వెంకటేశ్వరస్వామి ఆలయాలున్నాయి. కేపీపాలెంబీచ్‌లో రుక్మిణీ సత్యభామా సమేత పాండురంగస్వామి, వేళాంకణి మాత ఆలయాలున్నాయి. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రూ.96 లక్షలతో అష్టలక్ష్మి, మత్స్యనారాయణస్వామి ఆలయాలకు ఇటీవల ప్రజాప్రతినిధులు భూమి పూజ చేశారు.

సుందర తీరం మన సొంతం

పేరుపాలేన్ని మలచుకుంటే మహర్దశ

రూ.3 కోట్లకు గ్రహణం

సినీ కథానాయకుడు చిరంజీవి కేంద్ర పర్యాటక అభివృద్ధిశాఖ సహాయమంత్రిగా ఉన్న సమయంలో బీచ్‌లో రిసార్టు నిర్మాణానికి రూ.3 కోట్లు నిధులు మంజూరు చేశారు. రిసార్టు నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం వివాదంలోకి వెళ్లడంతో ఆ నిధులకు గ్రహణం పట్టింది.

నిర్ణయం హర్షణీయం

ఎంపీ గోకరాజు గంగరాజు పేరుపాలెం తీరంలో నాలుగెకరాలు కొనుగోలు చేశారు. ఆ భూమిలో రిసార్టు నిర్మాణం చేపడతామని, దానిపై వచ్చే ప్రతీ పైసా గ్రామాభివృద్ధికే వెచ్చిస్తామని ఇటీవల సభాముఖంగా ప్రకటించారు. ఎంపీ నిర్ణయంపై సర్వంచి బన్ను, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పనకు..



బీచ్‌లో పర్యాటకులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరుకు కృషిచేస్తున్నాను. నరసాపురం తదితర పట్టణాలనుంచి బీచ్ వరకూ ఉన్న రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాను. ఇప్పటికే రహదారుల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. పర్యాటక అభివృద్ధికి సహకరించేందుకు ముందుకు వచ్చే ప్రయివేటు వ్యక్తులకు ఇక్కడ స్థలాలను కేటాయించేందుకు కృషిచేస్తాను. పర్యాటక అభివృద్ధికి గ్రామస్థులు అందరూ సహకరించాలి. దీనిద్వారా ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. తీరప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

- బండారు మాధవ నాయుడు, శాసనసభ్యుడు, నరసాపురం

నయనానందకరం

చంద్రన్న సంచార వైద్యంలో కొత్త సేవలు



☛ పెంటపాడు మండలం కస్పాపెంటపాడుకు చెందిన గంప చినరాములుకు 75 ఏళ్లు. ఏది చదవాలన్నా కళ్లు సహకరించడం లేదు. ఇప్పటి వరకు ఏ ఆసుపత్రిలో చూపించుకోకపోవడంతో శుక్లాలు ఏర్పడ్డాయి. ఆస్పత్రికి వెళ్లే ధైర్యం చేయడం లేదు. రక్తపోటు బాధితుడు కావడంతో ప్రతీ నెలా గ్రామానికి వచ్చే చంద్రన్న సంచార వాహనంలో మందులు తీసుకునేవాడు. కొత్తగా చంద్రన్న సంచార వాహనంలో నేత్ర వైద్యనిపుణులు చినరాములు నేత్రాలను పరీక్షించి శస్త్రచికిత్స అవసరమని స్పష్టం చేశారు. త్వరలో ఉచితంగా శస్త్రచికిత్స చేయిస్తామని చెప్పడంతో ఆనందానికి అవధుల్లేవు. కలెక్టర్ చొరవతో చంద్రన్న సంచార చికిత్స వాహనం వద్ద కొత్తగా నేత్రపరీక్షలు చేస్తుండడంతో ఇతర అనారోగ్య సమస్యలతో వెళ్లిన వారి నేత్ర సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి.



చంద్రన్న సంచార చికిత్స వాహనం



☛ ఈ వృద్ధురాలి పేరు పడాల బుల్లెమ్మ. పెంటపాడు మండలం పరిమెళ్ల గ్రామం. వయసు 70 ఏళ్లు. ఈమెకు కంటిచూపు సక్రమంగా లేకపోవడంతో గతంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది కళ్లజోడు వాడాలని చెప్పడంతో కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు. ఇటీవల గ్రామానికి చంద్రన్న సంచార చికిత్స వాహనం వస్తే నేత్ర వైద్యపరీక్షలు చేయించుకున్నారు. రెండు కళ్లల్లో శుక్లాలు ఉన్నట్లు నిర్ధరణ అయింది. వచ్చేనెల ఉచితంగా శస్త్రచికిత్స చేస్తామని చెప్పగా ఆమెకు దానికి సిద్ధమయ్యారు. గ్రామానికి చంద్రన్న సంచార చికిత్స వాహనం రావడంతో తన కళ్ల పరిస్థితి తెలిసిందని.. లేకుంటే ముదిమిప్రాయంలో అల్లాడాల్సి వచ్చేదని బుల్లెమ్మ తెలిపింది.

మారుమూల ప్రాంతాల్లో సైతం పేదలకు నెలకోసారి ఉచిత వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం 104 వాహనాలను ప్రవేశపెట్టింది. నూతన ప్రభుత్వం వచ్చాక చంద్రన్న సంచార చికిత్స వాహనాల పేరుతో సేవలు కొనసాగిస్తోంది. ఇప్పటివరకు దీర్ఘకాలిక, సాధారణ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తోంది. తాజాగా ఈనెల ఒకటోతేదీ నుంచి ఉచిత నేత్రవైద్య పరీక్షలను నిర్వహిస్తోంది. కలెక్టరు కాటంనేని భాస్కర్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మన జిల్లాలో చంద్రన్న సంచార చికిత్స వాహన సిబ్బంది ద్వారా నేత్రవైద్యపరీక్షలు నిర్వహింపజేస్తున్నారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయించాలనేది లక్ష్యం.

తాడేపల్లిగూడెం, న్యూస్‌టుడే

అవయవాల్లో అతిముఖ్యమైన నేత్రాల సంరక్షణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా శస్త్రచికిత్సలను నిర్వహిస్తున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు సైతం ఉచిత నేత్రవైద్యశిబిరాలు నిర్వహించి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొంతమంది పేదలకు ఈ ఉచితసేవలపై అవగాహన లేక ప్రైవేటు ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు వెచ్చించి శస్త్రచికిత్సలు చేయించుకుంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని కలెక్టరు కాటంనేని భాస్కర్ కొన్ని స్వచ్ఛంద సేవలు అందిస్తున్న సంస్థలు, ఆసుపత్రుల సహకారంతో చంద్రన్న సంచార చికిత్స వాహనంలో కంటి వైద్య సహాయకులను ఏర్పాటుచేశారు. వీరితో పాటు పీహెచ్‌సీల్లో సేవలందిస్తున్న కంటి వైద్యసహాయకులను కూడా ఈ సేవల్లో భాగస్వాములను చేశారు. జిల్లా మొత్తమ్మీద 21 చంద్రన్న సంచార చికిత్స వాహనాలు ఉండగా ప్రభుత్వపరంగా ఏడుగురు, స్వచ్ఛంద సంస్థల తరపున 14 మంది కంటి వైద్యసహాయకులుగా సేవలందిస్తున్నారు. ఆప్తాల్మోస్కోప్ పరికరం సాయంతో కంటిలో శుక్లాలు ఉన్నాయో లేవో వీరు నిర్ధరిస్తారు.

ఉచిత వైద్యసేవలందిస్తున్న ఆసుపత్రులివే.. రాజమహేంద్రవరం గౌతమి ఐ ఇన్‌స్టిట్యూట్, ఏలూరు ఆశ్రం ఆసుపత్రి, భీమవరం జ్ఞానానంద కంటి ఆసుపత్రి, పాలకొల్లు ఆర్.ఆర్ లయన్స్ ఆసుపత్రి, నిడదవోలు ఆర్ఆర్ లయన్స్ ఆసుపత్రి, ఆకివీడు స్టార్ ఆఫ్ హోప్ ఆసుపత్రులు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు సంబంధించి: పోతునూరు, పెదపాడు, పెనుగొండ, గుండుగొలను, నందాపురం, తాడిమళ్ల, కొయ్యలగూడెం.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యసహాయకురాలు

40 లక్షలు జిల్లాలో జనాభా

80 వేలు నేత్ర సంబంధిత సమస్యలతో బాధపడేవారు

30వేలు ఏటా నేత్ర సంబంధిత శస్త్రచికిత్సలు చేయించుకుంటున్న వారు

21 జిల్లాలో చంద్రన్న సంచార వైద్య వాహనాలు

కలెక్టర్ చొరవతో ముందుకు

రెండు వారాల ఫలితాలు: గ్రామీణ ప్రాంతాల్లో ఈనెల ఒకటోతేదీ నుంచి నేత్ర వైద్య సేవలు ప్రారంభమయ్యాయి. శస్త్రచికిత్సలు అవసరమైన వారి వివరాలను జిల్లా అధికారులు సేకరిస్తున్నారు. మొదటివారంలో 1,055 మంది కంటి పరీక్షలు చేయించుకోగా వారిలో 150 మందికి, రెండో వారంలో 1,080 మంది పరీక్ష చేయించుకోగా 222 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధరించారు. నెలలో నాలుగువారాల నివేదిక అనంతరం రోగులకు ఇష్టమైన ఆసుపత్రుల్లో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించనున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలో ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందులతో నేత్ర శస్త్రచికిత్సలు చేయించుకోకుండా ఉండకూడదని, పేదలు అనవసరంగా వేలాదిరూపాయలు ప్రైవేటు ఆసుపత్రులకు వెచ్చించకూడదనే ఉద్దేశంతో కలెక్టరు చంద్రన్న సంచార చికిత్స వాహనంలో కంటి వైద్య సహాయకులను ఏర్పాటుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- ఎంవీవీ సత్యనారాయణ మూర్తి, జిల్లా మేనేజర్, చంద్రన్న సంచార చికిత్స

విఘ్ననాథా.. వింటామిక..!

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఇక నుంచి రేడియో పాఠాలు వినిపించనున్నాయి. ఈనెల 21వ తేదీ నుంచి బాలలకు వినిపించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఏ రోజు ఏం పాఠాలు వినిపించనున్నారో వివరించే కాలపట్టికను ప్రకటించారు.

☛ ఎట్టకేలకు రేడియో పాఠాల కాల పట్టిక విడుదల

☛ 21 నుంచి ప్రాథమిక పాఠశాలల్లో అమలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే

ఈ నెల 21 నుంచి నవంబరు 21వ తేదీ వరకు రేడియో పాఠాలు వినిపించేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచిస్తూ డీవైఈవో, ఎంఈవోలకు ఆదేశాలు వెలువడ్డాయి. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు అరగంటపాటు బాలలకు ప్రసారం చేస్తారు. పాఠశాలల్లో ఇప్పటికే రేడియోలు కొనుగోలు చేసి ఉన్నారు. ఒక వేళ రేడియోలు లేకపోతే వెంటనే పాఠశాల గ్రాంటునుంచి కొనుగోలు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. రేడియో పాఠాలు సక్రమంగా బాలలకు వినిపిస్తున్నదీ లేనిదీ పర్యవేక్షణకు ప్రాథమిక పాఠశాల నుంచి ఒకరు, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఒకరిని ఎంపిక చేయాల్సి ఉంటుంది.

మొదటి పాఠం 'వినాయక చవితి'పై

ఈ నెల 21న రేడియో పాఠాలు ప్రసారం కానున్నాయి. మొదటి పాఠం వినాయక చవితి పండుగపైనే ఉండటం విశేషం. 25న వినాయక చవితి పండుగ ఉన్నందున మొదటి పాఠానికి ఆ పండుగనే ఎంపిక చేసి ప్రసారం చేయాలని కాల పట్టికలో సూచించారు. ఆంగ్ల పాఠాలు, ఆంగ్లంలో మాట్లాడడం ఎలా, పరిసరాల విజ్ఞానం, నీతి కథలు, ఆహారపు అలవాట్లు, ఆటలు, పాటలు, సామాజిక అంశాలు తదితర అంశాలపై రోజు వారీగా ప్రసారం కానున్నాయి.

బూజు వదులుతుందా?

జిల్లాలోని అన్ని పాఠశాలలకు గతంలోనే రేడియోలను కొనుగోలు చేశారు. చాలా రేడియోలు గతంలోనే మూలక చేరాయి. వాటిని గతంలో వినియోగించక పూర్తిగా మరమ్మతులకు గురైనట్లు గుర్తించారు. కొన్ని పాఠశాలల్లో రేడియోలు చోరీకి గురయ్యాయి. బ్యాటరీలు పాడైన వాటిని వాడకుండా వదిలేస్తున్నారు. మూలకు చేరిన వాటికి మరమ్మతులు చేయించి బాలలకు విందాం.. నేర్చుకుందాం కార్యక్రమం ద్వారా రేడియో పాఠాలు వినిపిస్తారు.

అమలు చేస్తాం

రేడియో పాఠాలు కోసం బాలలు కూడా ఎదురుచూస్తున్నారు. 21వ తేదీ నుంచి రేడియో పాఠాలు ప్రసారం చేయనున్నారు. బాలలకు ఎంతో ఆసక్తిగా ఉండే వాటిని వినిపిస్తారు. ఉపాధ్యాయులంతా అందుకు సిద్ధం కావాలి.

- రాయపూడి వెంకటరమణ. డీఆర్పీ, కొయ్యలగూడెం



రేడియో పాఠాలు వింటున్న బాలలు (దాచిన చిత్రం)

హాయ్! బుజ్జీ!!

ఎదుటివారిని చూసి ప్రేమ పూర్వకంగా నవ్వగలిగితే అదే మనం వారికిచ్చే అందమైన బహుమతి

– మదర్ థెరెసా

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Produce = ఉత్పత్తిచేయు
- మధుకరం = తుమ్మెద


సరదా పదాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Summer	వే □ □	5. Pay	వే □ □
2. Flute	వే □ □	6. God	వే □ □
3. Speed	వే □ □	7. Function	వే □ □
4. Heat	వే □ □	8. Dawn	వే □ □

- డీ దయామతి, హన్మకొండ

దారేది?



చుట్టూ జంతువులు... మధ్యలో మనం!



హాయ్ నేస్తాలూ! బాగున్నారా? నేనీమధ్య ఓ జూ కాని జూకెళ్లొచ్చా. ఊపిరి బిగబట్టుకుని కాలం గడిపొచ్చా. తలుచుకుంటేనే ఈ పర్యటన ఎంతో వింతగా.. గమ్మత్తుగా.. అనిపిస్తోంది. ఆ భలే భలే విశేషాలన్నీ మీతో పంచుకోకుంటే ఎలా? అందుకే ఇలా వచ్చేశా.



చిన్నూ కబుర్లు



చుట్టూ పులులు తిరుగుతుంటే మధ్యలో కూర్చుని భోజనం చేశా. సింహం దగ్గరగా వస్తుంటే కాలు మీద కాలేసుకుని ఐస్‌క్రీంలు తింటూ ఆనందిం చేశా. జంతువులన్నీ భయంకరంగా అరుస్తుంటే రాత్రివేళ మెత్తని పక్కపై పడుకుని ఓ కునుకేసేశా. 'కోతల రాయుడు కోతలు కోస్తున్నాడు. అన్నీ అబద్ధాలే' అనుకుంటున్నారా? అదేం కాదు. ఇదంతా నిజంగా నిజమే.

* మామూలుగా మనం ఎప్పుడైనా జూకి వెళ్లామనుకోండి. జంతువులన్నీ బోనుల్లో ఉంటాయి. మనం బయట స్వేచ్ఛగా తిరుగుతూ వాటిని చూస్తుంటాం. అంతేకదూ!

* మరి నేనెళ్లిన చోటు మాత్రం దీనికి పూర్తిగా భిన్నం. యూకేలోని కెంట్ దగ్గరుందిది.

* ఓ అద్దాల ఇంట్లో తలుపులేసుకుని నేనుంటే ఆ బయట అంతా పులులు, బోలెడు అడవి జంతువులూ తిరుగుతున్నాయి. లోపల నుంచి దగ్గరగా వాటిని చూస్తూ నేను ఆనందించేసానన్నమాట. ఒక్కసారైతే నేనున్న అద్దం దగ్గరకి పెద్ద పులి వచ్చేసింది. అప్పుడు చాలా భయమేసి పక్క గదిలో ఉన్న అమ్మ దగ్గరికి పరిగెట్టేశా.

* అసలు ఈ చోటు ఏంటంటే..? ఇదో సఫారీ. మొత్తం 600 ఎకరాల్లో చిక్కగా చెట్లుంటాయి. వాటిలో రకరకాల జంతువులు స్వేచ్ఛగా తిరుగుతుంటాయి.

* మామూలుగా సఫారీల్లో వీటిని చూసేందుకు మనల్ని జీపుల్లాంటివాటిపై ఎక్కించుకుని తిప్పి తీసుకొస్తారంతే. ఇక్కడ అదొక్కటే కాకుండా అద్దాలతో ఉన్న ఓ చక్కని ఇల్లుంది. దాంట్లో రెండు పడకగదులు, వంటిల్లు, హాలూ ఉన్నాయి. ఎవరైనా అద్దెకు తీసుకుని కొన్ని రోజులక్కడ బస చేయొచ్చు. నాలా వింత అనుభవాల్ని ఆస్వాదించొచ్చు. కావాలంటే మీరూ ఓసారి వెళ్లిరండి మరి. బైబై.

నవ్వుల జల్లులు!

టీచర్: రాముా! ఎన్ని సార్లు పిలుస్తున్నా పలకవేంటి?

రాము: మీరే కదా టీచర్ అనవసరమైన విషయాలు పట్టించుకోవద్దన్నారు!

టీచర్: 30 + 30 ఎంత అవుతుంది?

రఘు: ఆరు టీచర్...

టీచర్: కాస్త బుర్ర పెట్టి చెప్పు!

రఘు: నా జవాబు సరైనదే టీచర్. 0కి విలువ లేదని మీరే కదా చెప్పారు!


- బరాటం రామారావు, నిజామాబాద్

చిలిపి ప్రశ్న

నీళ్లు ఎందుకు తాగుతాం?

- జీ రమేష్, పెనుబర్తి

ఏది భిన్నం?



పరివర్తన

కథ

'నాన్నా! రేపు మా తరగతిలోని పిల్లలంతా పరీక్ష ఫీజు చెల్లించాలని హెడ్మాస్టారు చెప్పారు.' ఇంట్లోకి అడుగు పెడుతూనే అన్నాడు రఘు.

అప్పుడే కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చిన కేశవులు కొడుకు మాటలు విని 'అలాగా! ఫీజు ఎంతేమిటి?' అని అడిగాడు.

రెండు వందలని మెల్లగా చెప్పాడు రఘు.

'అవునా! రెండు వందలా? ఈ సారి బాగా పెంచేశారే! సర్లే. రేపు బడికి వెళ్లేప్పుడు ఇస్తాలే' అంటూ పెరట్లోకి నడిచాడు కేశవులు.

మరుసటి రోజు ఉదయం రఘు బడికి వెళ్లేందుకు తయారవుతుండగా కేశవులు అతని వద్దకి వచ్చి 'ఇదిగోరా రెండు వందలు. జాగ్రత్త మరి. వెళ్లగానే టీచరుకి ఇవ్వు'. అంటూ జేబులో డబ్బులు పెట్టాడు. 'సరే నాన్నా!' అంటూ బయటకు నడిచాడు రఘు. రఘు కాస్తంత దూరం నడవగానే అతని స్నేహితుడు అమర్ ఎదురయ్యాడు.


'ఏరా మీ నాన్న ఫీజు డబ్బులిచ్చారా?' ఆత్రుతగా అడిగాడు అమర్.

'ఇచ్చార్రా. మరి మీ నాన్నా?' అమర్ కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగాడు రఘు.

'నేను ఫీజు రెండు వందల యాభై రూపాయలని చెబితే మారు మాట్లాడకుండా ఇచ్చేశార్రా మానాన్న' గొప్పగా చెప్పాడు అమర్.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే వాళ్లు చెల్లించవలసిన ఫీజు వంద రూపాయలే. తమ తల్లిదండ్రుల నుంచి ఎక్కువ డబ్బు తీసుకుని, వాటితో సినిమాకి వెళ్లాలని పథకం వేసుకున్నారు రఘు, అమర్. ఇద్దరిదీ ఒకే తరగతి. ఒకే బెంచీలో కూర్చుంటారు. కలసి తిరుగుతుంటారు. తల్లిదండ్రుల్ని నమ్మించి భలేగా డబ్బులు తీసుకున్నామని ఇద్దరూ మురిసిపోయారు. చెరో వంద వారి తరగతి ఉపాధ్యాయుడికి ఫీజు చెల్లించారు.

మరునాడు ఆదివారం కావడంతో ఇద్దరూ ఆడుకోవడానికి వెళుతున్నామని చెప్పి టౌనుకు బయలుదేరారు. సినిమా చూసి, ఆ తర్వాత మిఠాయి దుకాణానికి వెళ్లి తమకు ఇష్టమైన తినుబండారాలెన్నో కొనుక్కుని తిన్నారు. ఆనందంగా గడిపారు. చీకటి పడే వేళకు ఇంటికి చేరుకున్నారు. రఘు ఆట నుంచి ఇంటికి వస్తున్నట్లుగా నమ్మించేందుకు ఒక క్రికెట్ బ్యాటు చేతిలో పట్టుకుని



మెల్లగా ఇంట్లోకి అడుగు పెట్టాడు. అదే సమయంలో పక్క గదిలో తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్న మాటలు విని ఆగిపోయాడు. కిటికీలోంచి లోపలికి చూశాడు. మంచం మీద కేశవులు జ్వరంతో వణికిపోతూ ఉన్నాడు. అతని భార్య సపర్యలు చేస్తూ 'వచ్చిన కూలి డబ్బులన్నీ పిల్లాడి ఫీజు కోసం ఇచ్చేశావు. మందులు తెద్దామంటే ఇంట్లో రూపాయి కూడా లేదు' అంది. అందుకు కేశవులు 'సమయానికి ఫీజు కట్టకపోతే రఘును పరీక్షలకు అనుమతించరు. నాకు మామూలు జ్వరమేగా వచ్చింది. రేపటికి తగ్గిపోతుందిలే' అన్నాడు మూలుగుతూ.

'అలా అంటే ఎలా? నేను పక్కింటి వాళ్ల దగ్గరకెళ్లి ఓ యాభై రూపాయలు అడిగి మందులు కొని తెస్తాను' అంటూ లేవబోయిన ప్రమీల చేయి పట్టుకుని ఆపి 'నా మాట విను రేపు చూద్దాంలే. ఇప్పుడు అప్పు చేయడం ఎందుకు?' అన్నాడు కేశవులు.

అదంతా చూస్తున్న రఘుకు బాధగా అనిపించింది. తన విలాసాల కోసం ఖర్చు చేసిన ఆ వంద రూపాయలు ఎంత విలువైనవో తెలిసి వచ్చింది. అదీగాక రోజు వారీ కూలికి వెళ్లి డబ్బు సంపాదించే తన తండ్రి శ్రమ విలువను అర్థం చేసుకోలేకపోయానని బాధపడ్డాడు. తన ఫీజు కోసం ఉన్న డబ్బులన్నీ ఇచ్చిన తండ్రి మంచితనాన్ని తలుచుకోగానే దుఃఖం తన్నుకు వచ్చింది. గదిలోకి పరుగున వెళ్లి తండ్రిని అమాంతం కౌగిలించుకున్నాడు. వెక్కివెక్కి ఏడుస్తూ జరిగిన సంగతంతా చెప్పాడు. తన తప్పును క్షమించమని విలపించాడు. వాస్తవాన్ని చెప్పినందుకు రఘును తల్లిదండ్రులు కోపగించుకోలేదు. పైగా 'చూడు రఘూ! నువ్వే మా సర్వస్వం. నీ కోసం, నీ చదువు కోసం ఏమైనా చేస్తాం. నువ్వు మాలా కూలి బతుకు బతక కూడదన్నదే మా కోరిక. జరిగింది మరిచిపో. చేసిన తప్పు తెలుసుకున్నావు కదా. అదే చాలు. ఇక మీదట నీకేం కావాలన్నా సంకోచం లేకుండా మమ్మల్ని అడుగు. మేం తెచ్చిపెడతాం. మళ్లీ ఇలాంటి పొరపాటు చేయకు' అంటూ అక్కున చేర్చుకున్నారు. ఆ ఘటన రఘులో గొప్ప మార్పు తెచ్చింది. ఎప్పుడూ మంచి ప్రవర్తనతో మెలుగుతూ, తన మిత్రుడిలోనూ అలాంటి పరివర్తన తీసుకొచ్చాడు.

- పెండెం జగదీశ్వర్

జవాబులు: **ఏది భిన్నం:** a **చిలిపిప్రశ్న:** తినలేం కాబట్టి! **సరదా పదాలు:** 1.వేసవి 2.వేణువు 3.వేగము 4.వేడిమి 5.వేతనం 6.వేలుపు 7.వేడుక 8. వేకువ

జిల్లాలోని సంక్షేమ వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల క్షేమాన్ని అధికారులు విస్మరిస్తున్నారు. దీంతో సీజనల్ వ్యాధులు, పౌష్టికాహార లోపం తదితర సమస్యలతో బాల్యం చిక్కిశల్యం అవుతోంది. కుటుంబ సభ్యులకు దూరంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉండే పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం, పౌష్టికాహారం, ఇతర సదుపాయాల కల్పన కోసం సర్కారు ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. అయితే జిల్లాలోని వసతి గృహాల విద్యార్థులకు ప్రాథమిక వైద్య సేవలు సైతం అందటం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా జిల్లాలో 75 శాతం వసతి గృహాలను వైద్యాధికారులు సందర్శించ లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో జిల్లాలోని వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్య సమస్యలు, లోపించిన వైద్య సేవలు, ప్రభుత్వ నిబంధనలు, తదితర అంశాలపై 'న్యూస్‌టుడే' పరిశీలన చేసింది.


వసతి గృహాల్లో చిన్నారులు

సం'క్షేమం' మరిచారు

నిబంధనలున్నా చర్యలు శూన్యం

☛ జిల్లాలో వసతిగృహాలకు వెళ్లని వైద్యులు ☛ సీజనల్ వ్యాధులతో విద్యార్థులు విలవిల

లింగపాలెం, జంగారెడ్డిగూడెం అర్బన్, న్యూస్‌టుడే

జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు 104 ఉన్నాయి. వీటిలోని 53 బాలురు వసతి గృహాల్లో 3,525 మంది, 51 బాలికల వసతి గృహాల్లో 3,860 మంది విద్యార్థులు ఉంటున్నారు. వీరంతా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాల సీజన్ కావటం, వసతి గృహాల్లో అనారోగ్యకరమైన వాతావరణ పరిస్థితులతో విద్యార్థులు సీజనల్ వ్యాధులతో అల్లాడుతున్నారు. దగ్గు, జలుబు, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు, రక్తహీనత తదితర సమస్యలు పిల్లలను పట్టి పీడిస్తున్నాయి. పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నా వైద్యాధికారులు సంక్షేమ వసతి గృహాల వైపు కన్నెత్తి చూడటం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.


కుళాయి వద్ద వసతి గృహ విద్యార్థి

- ✦ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలు - 104
- ✦ వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య - 7,385
- ✦ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు - 79
- ✦ వసతి గృహాల్లో వైద్యసేవలు - 25 శాతం
- ✦ ఏటా సీజనల్ వ్యాధులకు గురవుతున్న విద్యార్థులు - 40 శాతం
- ✦ ఏటా దురదలతో అవస్థలు పడుతున్న వారు - 67 శాతం

వాస్తవానికి జిల్లాలోని 79 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు ప్రతి నెలా 5వ తేదీ లోపు ఆయా ప్రాంతాల్లోని వసతి గృహాలకు వెళ్లి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. దీనికి సంబంధించిన వివరాలతో 8వ తేదీ లోపు జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలి. ప్రతి నెలా 15 నుంచి 30వ తేదీ లోపు వైద్య సిబ్బంది వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు సూచనలు చేయాలి.

వ్యాధులు, దురదలు...

ఎడతెరపి లేని వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా వేగంగా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. వీటికి తోడు తాగునీటి కాలుష్యంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులతో వందలాది మంది పిల్లలు ఇక్కట్లు పడుతున్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు ఏటా విష జ్వరాలు, టైఫాయిడ్, కామెర్లు అధికంగా వ్యాపిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలోని మన్యం, మెట్ట ప్రాంతాల్లోని పలువురు విద్యార్థులు వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. వైద్యులు నెల నెలా వసతి గృహాలను సందర్శిస్తే వ్యాధులు, జ్వరాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స చేసే అవకాశం ఉంటుంది. అయితే జిల్లాలోని వైద్యులు వసతి గృహాలకు వెళ్లకపోవటంతో పిల్లలకు వ్యాధులు, దురదలతో ఇబ్బందులు తప్పటం లేదు.

అంతా కాగితాల్లోనే...

జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలకు నెల నెలా వెళ్తున్నట్లు వైద్యాధికారులు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారు. 75 శాతం వసతి గృహాలకు వైద్యులు వెళ్లడం లేదన్నది అక్షర సత్యం. జ్వరాలు, అంటు వ్యాధులు, దురదలు, తదితర అనారోగ్య సమస్యలు వచ్చిన సమయంలో వసతి గృహాల సిబ్బందే పిల్లలను వైద్యుల వద్దకు తీసుకువెళ్తున్నారు. జంగారెడ్డిగూడెం, చింతలపూడి వంటి ప్రాంతీయ ఆసుపత్రులకు వసతి గృహాల్లోని విద్యార్థులు వివిధ సమస్యలతో అధిక సంఖ్యలో వెళ్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వసతి గృహాల్లో వైద్య సేవలు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

ప్రతి నెలా వైద్యపరీక్షలు చేయాల్సిందే...

వసతి గృహాలకు ప్రతి నెలా వైద్యాధికారులు వెళ్లి పిల్లలకు వైద్య పరీక్షలు చేయాల్సిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో ఒకే విడతలో వసతి గృహాల్లో శిబిరాలు నిర్వహించాం. విధిగా నెల నెలా వైద్యాధికారులు నిర్ణయించిన తేదీల్లో వసతి గృహాలకు వెళ్లేలా చూస్తాం. వసతి గృహాల్లో వైద్య సేవలు లోపిస్తే తగిన చర్యలు తీసుకుంటాం.

- కోటేశ్వరి, జిల్లా వైద్యాధికారిణి

క్షీరారామంలో ఘనంగా లీలాకల్యాణం

పెదగోపురం ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: మాసశివరాత్రిని పురస్కరించుకొని పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామి వారి లీలా కల్యాణం అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. అభిషేకపండితులు భమిడిపాటి వెంకన్న బ్రహ్మత్వంలో అర్చకస్వాములు స్వామివారి కల్యాణం నిర్వహించారు. క్షీరారామలింగేశ్వరస్వామి వారిని మంచి ముత్యాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ముందుగా కల్యాణమూర్తులను పల్లకిలో పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.


కల్యాణమూర్తులను పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

సోమేశ్వరునికి శాంతి కల్యాణం

గునుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయంలో స్వామి వారు మాస శివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి విశేష పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రధానార్చకులు సోంబాబు, రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. సాయంత్రం సహస్రనామ పూజ, పుష్పాలంకరణ జరిగింది. రాత్రి ఆలయ కల్యాణ మండపంలో బృందావనం శ్రీనివాస్, సంధ్యారాణి దంపతులతో స్వామివార్లకు శాంతి కల్యాణం అభిషేక పండితుడు శ్రీనివాస్ చేయించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ వేగేశ్న రంగరాజు, సభ్యులు, ఈవో కె. కేశవకుమార్, సిబ్బంది రామకృష్ణ, ప్రసాదు పాల్గొన్నారు.


అలంకరణలో సోమేశ్వరస్వామి


దుర్యోధన వేషధారణలో రంగారావు


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బుద్దాల రామారావు

కనుల పండువగా మావుళ్లమ్మ జాతర


జాతరలో ఏనుగు వాహనంపై మావుళ్లమ్మ అమ్మవారు


ఊరేగింపులో ఆసాదుల నృత్యాలు

బ్యాంకు కాలనీ (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: శ్రావణమాసం పురస్కరించుకుని పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ జాతర వేడుకలు 26 నుంచి 28 వార్డుల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. సుంకర పద్దయ్య వీధిలోని ఆంజనేయస్వామి విగ్రహం సెంటర్‌లో శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు కొబ్బరి కొట్టి మావుళ్లమ్మ జాతర ఊరేగింపును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత వాడవాడలా అమ్మవారి జాతర వేడుకలు జరపడం అభినందనీయం అన్నారు. ఏనుగు వాహనంపై అమ్మవారి ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆసాధుల నృత్యాలు, శక్తివేషధారుల నృత్యాలు, తీన్‌మార్ డప్పులు, భైరవ ఆదివాసుల నృత్యాల నడుమ ఊరేగింపు జరిగింది.

తాలూకాఫీసు రోడ్డు (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: రెస్టుహౌస్ రోడ్డులోని వినాయక గౌడ సంఘం ఆధ్వర్యంలో మావుళ్లమ్మ జాతర జరిగింది. ఆసాధుల నృత్యాలు, శక్తి వేషధారుల నడుమ హంస వాహనంపై అమ్మవారి ఊరేగింపు ప్రధాన వీధుల్లో సాగింది. జాతరలో గౌడ సంఘం సభ్యులు పడమటి రామకృష్ణ, సోమేశ్వరరావు, మేకా సూర్యనారాయణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కళాకారుల శివతాండవం


రెస్టుహౌస్‌రోడ్డులో శక్తివేషధారుల నృత్యాలు

అలరించిన జాతీయస్థాయి

ఏకపాత్రాభినయ పోటీలు

తాడేపల్లిగూడెం నందిబొమ్మకూడలి, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలోని బీవీఆర్ కళాకేంద్రంలో పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య, టీఆర్ త్యాగరాజు స్మారక జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీలను కళాపరిషత్ నిర్వాహకులు కోపల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఉభయ రాష్ట్రాల నుంచి వచ్చిన పలువురు కళారులు ఈ పోటీల్లో పాల్గొని ఏకపాత్రాభినయాల్లో తమ ప్రతిభను కనబరిచారు. దుర్యోధన, విభీషణుడు, భక్తరామదాసు, శ్రీకృష్ణుడు, అర్జునుడు తదితర పాత్రలను పోషించిన కళాకారులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాలు గెలుచుకున్న వారికి నగదు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రముఖ రంగస్థల నటరూప శిల్పి ధవళేశ్వరపు పరమేశ్వరరావుకు విశిష్ఠ గౌరవ పురస్కారంతో సన్మానించారు. ముందుగా బీవీఆర్ కళా కేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల రామారావు పోటీలను ప్రారంభించారు. దాసరి కాశీవిశ్వనాథం, సర్వస్వతుల హనుమంతురావు, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, ఆంజేయులు తదిరులు పాల్గొన్నారు.


యోధాగా సుధాకరబాబు

కోడి పందేలకు తరలుతున్న 9 మంది అరెస్టు

దమ్మపేట, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి మండలం నుంచి చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి కోడిపందేలకు తరలుతున్న 9మంది వ్యక్తులను ఆదివారం దమ్మపేట పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. చింతలపూడి మండలం రంగాపురం, ప్రగడవరం గ్రామాలకు చెందిన తొమ్మిది మంది వ్యక్తులు కోడిపందేలకు తరలుతున్నారన్న సమాచారంతో ఎస్సై జె.ప్రవీణ్ వాహన తనిఖీలు నిర్వహించారు. పందేలకు తరలుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొన్నారు. వారి నుంచి రూ.1.02 లక్షల నగదును, మూడు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు.

నేటి నుంచి కోస్తా క్లస్టరు స్థాయి అథ్లెటిక్స్, ఎగ్జిబిషన్

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయలో ఈ నెల 21, 22 తేదీల్లో కోస్తా జిల్లాల క్లస్టరు స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలతో పాటు, ఆరు సబ్జెక్టులలో ప్రదర్శన జరుగుతుందని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ జి.మల్లికార్జునబాబు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలోని 9 విద్యాలయాలు నుంచి సుమారు 200 మంది విద్యార్థులు ఇందులో పాల్గొంటారన్నారు. అథ్లెటిక్స్‌లో గెలుపొందిన వారు ఈ నెల 26 నుంచి 28 వరకు నెల్లూరులో జరిగే హైదరాబాదు రీజియన్ పరిధిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. ఇందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులకు చెందిన వారు పాల్గొంటారన్నారు. ఆరు సబ్జెక్టులలో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి గుంటూరులో ఈ నెల 26 నుంచి 28 వరకు జరిగే హైదరాబాదు రీజియన్ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: వసుధ ఫౌండేషన్ ద్వారా 2017-18 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ప్రతిభ ఉపకార వేతనాల పంపిణీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకటరామరాజు, కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదోతరగతి, ఇంటర్‌లో 80 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఎంసెట్‌లో 50 వేలలోపు ర్యాంకు పొంది ఉండాలన్నారు. ఏలూరు, భీమవరం, గరగపర్రు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, తణుకు, పాలకొల్లులలోలున్న వసుధ ఫౌండేషన్ ప్రాంతీయ కార్యాలయాల నుంచి దరఖాస్తులను పొందవచ్చని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీలోగా అందజేయాలని చెప్పారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం పోలాల అమావాస్యరోజు ఏం చేయాలి? ఇంట్లో పూజించే విగ్రహాల ఎత్తు ఎంత ఉండాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆమె (శ్రీకాంత్, ఊహ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'పుదీనా వాంగీబాత్', మీచేతివంట 'మునగాకు జీడిపప్పువేపుడు', 'పాలకూరపచ్చడి', జస్ట్ ఎమినిట్ 'ఉప్మాబోండా' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ.9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: బందీ (కృష్ణంరాజు విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: గృహప్రవేశం (ఎల్.వి.ప్రసాద్, భానుమతి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: సందడే సందడి (జగపతిబాబు, శ్రీకాంత్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఇందు (ప్రభుదేవా, రోజా), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దక్కయ్య (హరనాథ్, కృష్ణకుమారి), 10-00: సెకండ్‌షో: అసెంబ్లీ గూండా (దేవరాజ్, అరుంధతినాగ్).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ సాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ & చీజ్ స్టఫ్డ్ క్రిస్ప్ & తెలగపిండి రవ్వ పులిహోర, ఉ.9:30: వావ్ ఏమి రుచి – అఖిడీ టుకో అష్యక్ & బోహేమనియన్ డ్రెస్సింగ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – జీలు & చిలకడదుంప గులాబ్ జామ్, ఉ.11.00: గోరు ముద్దలు – ఆఫ్రికాట్ చికెన్ బ్రౌన్ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – ఫ్రూటీ ఓట్స్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసరట్టు ఉప్మా & అల్లం పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - సార్సో బాత్ ఇర్షాన్ మచ్ (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఓట్స్ మసాల పూరీ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - షీ ఆనియన్ ఎగ్ ఫ్రైడ్ రైస్, మ.12.45, సా.6.15: సూప్స్ & స్టార్టర్స్ - డ్రమ్ స్టిక్ లీఫ్ & హార్స్ గ్రామ్ సూప్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి – గ్రిల్డ్ ప్రాన్స్ విత్ యుజు సాస్ (జపాన్ క్యూసైన్), మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఆ కాకరకాయ పుల్ల బెల్లం పెట్టిన కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – బీన్స్ ఉసిలి, మ.2.30, సా.6.00: చోటా షెఫ్ – సాబూదాన చుడ్వా, మ.2.45, రా.10.45: జిల్ – నట్టీ క్యారెట్ స్మూతీ & సిట్రస్ మింట్ ఫిజ్, మ.3.00: ఛాయ్ బిస్కెట్ – కాల్ జోన్స్ & చాక్లెట్ ఆల్మాండ్ కాఫీ, మ.3.15: సూప్స్ & స్టార్టర్స్ - ఎగ్ డ్రాప్ సూప్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం, పామిడి, అనంతపురం జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ౦, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కందూరు మహబూబ్‌నగర్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ౦, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 21-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచభూత లింగాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: కృష్ణ, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: రాక్షసుడు.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: బన్ని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: రాజాబాబు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: రైడ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: కితకితలు.

ఉదయం: 06-00 ఆల్మోస్ట్ హీరోస్, 07-21 10,000 బీసీ, 09-20 ద గాడ్‌ఫాదర్, **మధ్యాహ్నం:** 12-29 ద హ్యాంగోవర్ పార్ట్-2, 2-15 ట్యాక్సీ 4, **సాయంత్రం:** 04-15 ద డార్క్ నైట్ రైజెస్, **రాత్రి:** 07-16 ఫైనల్ డెస్టినేషన్ 5, 9-00 టీనేజ్ మ్యూటెంట్ నింజ టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-03 పారానార్మల్ ఆక్టివిటి 4.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. పత్తిలో గులాబీరంగు పురుగు - సమగ్ర నివారణ
2. దక్షిణ మండలంలో సాగు చేసుకోదగ్గ ప్రత్యామ్నాయ పంటలు
3. డ్రమ్‌సీడర్ యంత్రంతో వరి నాట్లు, కలుపు నివారణ పద్ధతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. ప్రకాశం పశ్చిమ ప్రాంతంలో వర్షాలు- నిండిన చెక్‌డ్యాములు
2. కొబ్బరికి గిరాకీ- ఊరట పొందుతున్న గోదావరి జిల్లాల రైతులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

కొబ్బరి తోటల పెంపకంలో మెలకువలు

వర్షపాతం అధికంగా ఉండే ప్రాంతాలు కొబ్బరి సాగుకు అనుకూలం. నీటి సదుపాయం ఉండే గరప, ఎర్రనేలలు అనుకూలమైనవి. విత్తనం ఎంపిక దగ్గర నుంచి మొక్కలు నాటే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఏడాది, ఏడాదిన్నర వయసున్న మొక్కలను ఎకరాకు 60 చొప్పున నాటుకోవచ్చు. ఎంపిక చేసిన మొక్కను తీసిన గొయ్యి మధ్యలో ఉంచి మట్టితో నింపి గట్టిగా తొక్కి, పలచగా నీరు పెట్టాలని ఉండి కృషి విజ్ఞానకేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ పి.సుమన్‌బాబు తెలిపారు. కొబ్బరిలో మేలైన రకాలు, అంతరపంటల సాగు, ఎరువులు, తెగుళ్లు, పురుగుల యాజమాన్య పద్ధతులను వివరించారు.

రకాలు

✦ ఈస్ట్ కోస్ట్ టాల్, చౌగాట్ ఆరెంజ్, చౌగాట్ ఎల్లో, చౌగాట్ గ్రీన్, గంగా బొండం, ఫిలిప్పైన్స్, మలయాన్ డార్ఫ్, డబుల్ సెంచరీ, గౌతమి గంగా రకాలను నాటుకోవచ్చు.



చెట్టు మొదలును ఆశించిన ఎర్రముక్కు పురుగు

ఎరువుల యాజమాన్యం: 1-4 సంవత్సరాల చెట్టుకి అర కిలో యూరియా, కిలో ఎస్ఎస్‌పీ, కిలో ఎంఓపీ 20 కిలోల పశువుల ఎరువు,

5 సంవత్సరాలు ఆపై చెట్టుకి కిలో యూరియా, 2 కిలోల ఎస్ఎస్‌పీ, రెండున్నర కిలోల ఎంఓపీ, 25 కిలోల పశువుల ఎరువు, 2 కిలోల వేప పిండి చెట్టు చుట్టూ పళ్లెం తయారుచేసి రెండు దఫాలుగా వేయాలి. మొక్కలకు ఉప్పు వేయడం, వేర్లను నరికేయడం వంటి పనులు చేయకూడదు. ఇలా చేస్తే చెట్లకు హాని కలుగుతుంది.

అంతర పంటలు: ఐదు సంవత్సరాల్లోపు కొబ్బరి తోటల్లో గాలి, వెలుతురు బాగా ఉంటాయి. ఇటువంటి చోట్ల పసుపు, అల్లం, వంటి వాణిజ్య పంటలు, చేమ, కంద, తీగజాతి కూరగాయలు, మిరప, వంగ, బెండ, కాబేజీ, కాలిఫ్లవర్ మొదలగు కూరగాయ పంటలు, అపరాలు, వేరుశెనగ పండించుకోవచ్చు. 20 సంవత్సరాలు మించిన తోటల్లో అరటి, కోకో, బొప్పాయి వంటి పంటలు వేసుకోవచ్చు. అంతరపంటలకు అదనంగా ఎరువులు వేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే కొబ్బరిలో దిగుబడి తగ్గే అవకాశాలున్నాయి.

పురుగుల నియంత్రణ

నల్లమట్టి పురుగు: ఇది ఆశిస్తే లీటరు నీటికి డైక్లోరోవాస్ 1 మి.లీ. చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయాలి.

కొమ్ము పురుగు: పడిపోయిన కొబ్బరి చెట్టును తొలగించి నాశనం చేయాలి. పశువుల గెత్తం కుప్పలను తోటల్లో ఉంచకూడదు. మూడు నెలలకు ఒకసారి కొబ్బరిచెట్ల మొవ్వుల్లో, వేపపిండి, వేపగింజల పొడిని 100-150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

ఎర్రముక్కు పురుగు: ఇది ఆశించిన మొవ్వుల నుంచి పురుగును తీసివేసి వేప పిండి 100 గ్రాములు + 150 గ్రాముల ఇసుక మిశ్రమాన్ని రంధ్రంలో వేయాలి. కొబ్బరి మొదళ్లకు ఏ విధమైన గాయాలు చేయకూడదు, వేర్లు నరకరాదు, పచ్చి ఆకులను లాగకూడదు. 10 మి.లీ. నీటిలో మోనోక్రోటోఫాస్ 10 మి.లీ. కలిపి పాలిథీన్ సంచిలో పోసి వేరుకు కట్టాలి.

మొవ్వుకుళ్లు తెగులు: మొక్క వయసును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రాములు, సంవత్సరం పైబడిన మొక్కకు 10 గ్రాముల సూడోమోనస్ ఫ్లోరిసెన్సు పొడిని మొక్క మొవ్వులో వెయ్యాలి.

–న్యూస్‌టుడే, ఉండి (ప.గో.జిల్లా)

పంటమార్పిడి-అంతరపంటలు

ఒకే పంటను ఒకే పొలంలో వరుసగా పండించడం వల్ల చీడపీడల ఉధృతికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయని, తద్వారా దిగుబడులపై ప్రభావం పడుతుందని కనుక పంటల మార్పిడి పాటించాలని వ్యవసాయాధికారులు సూచించారు. పురుగు జీవితచక్రం ముగించుకొని హాని కల్గించే స్థితికి చేరుకుంటుంది. ఒక పంటపై ఆశించే పురుగులు మరో పంటను ఆశించడం తక్కువ. పంట మార్పిడి చేస్తే పురుగు జీవిత చక్రం ఛేదింపపడుతుంది. అవి వృద్ధి చెందడానికి ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతాయి.

సాధారణంగా పాటించే పంటల సరళి అంతరపంటలు

✦ పప్పుధాన్యపు పంట ఆహారపంట-పప్పుధాన్యపు పైరు, చిరుధాన్యాలు ఆహారపంట-చిక్కుడు జాతి పచ్చిరొట్ట పైరు, వరి-పప్పుధాన్యపు పంట/వేరుశనగ/మొక్కజొన్న, పత్తి-జొన్న/మొక్కజొన్న, పొగాకు-మిరప/కూరగాయలు, చెరకు వరి/వేరుశనగ/కంది/ఆముదం/సజ్జ/జొన్న/

పంట మార్పిడి క్రమం: ఆహార వాణిజ్యపంటలు ఒకసారి, పప్పుజాతి పంటలు మరోసారి మార్పిడి చేయాలి. అవసరమైతే గడ్డిజాతి పైర్లు వేసుకోవాలి. భూసారాన్ని పెంచడానికి పచ్చిరొట్ట పైర్లు వేయాలి. పప్పుజాతి పంటల వేర్ల బుడిపెల్లో రైజోబియం సూక్ష్మజీవులు గాలిలోని నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందిస్తాయి.



మద్యం దుకాణం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

మద్యం దుకాణానికి వ్యతిరేకంగా మహిళల నిరసన

వేంపాడు (కాళ్ల), న్యూస్‌టుడే: నివాసిత ప్రాంతాల మధ్య మద్యం దుకాణం వద్దంటూ మహిళలు ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈవిషయమై మీకోసంలో ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళ్ల మండలం వేంపాడులో నిర్వహిస్తున్న మద్యం దుకాణాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సీపేటకు చెందిన కొందరు మాట్లాడుతూ మద్యం దుకాణం తొలగించాలని గతంలో అధికారులకు ఫిర్యాదు చేయటంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులకు కూడా మొరపెట్టుకున్నామన్నారు. అయినా నేటివరకు తొలగించలేదన్నారు. రాత్రి సమయాల్లో వాహనాల రాకపోకలతో పాటు మందుబాబుల ఆగడాలతో స్థానిక మహిళలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిపై ఎక్సైజ్ శాఖాధికారులు వెంటనే స్పందించకపోతే ఆందోళనను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. దుకాణం వద్ద గ్రామస్థులు ఆందోళన చేయడంతో యజమాన్యం వారు దుకాణాన్ని మూసేశారు.

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ పరలోకాలకు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పందిరిమామిడిగూడెం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పడమర రేగులకుంట గ్రామానికి చెందిన బరగడ వెంకటేశ్వరరావు (40) మృతి చెందారు. ఇదే ప్రమాదంలో జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడుకు చెందిన పండు బాలరాజు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వరరావు తన బంధువైన బాలరాజుతో కలిసి ఉదయం గుబ్బలమంగమ్మ గుడి దర్శనానికి వెళ్లారు. ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా పందిరిమామిడిగూడెం సమీపంలో ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి పడిపోయారు. ఈ సంఘటనలో వెనుక కూర్చున్న వెంకటేశ్వరరావు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. వాహనాన్ని నడుపుతున్న బాలరాజు తీవ్రంగా గాయపడగా చికిత్స కోసం జంగారెడ్డిగూడెం తరలించారు. మృతుడికి భార్య జగదాంబ, కుమారుడు దుర్గాప్రసాద్, కుమార్తె రోహిణి ఉన్నారు. ఎస్సై జి.కాళీచరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వెంకటేశ్వరరావు మృతదేహం

అనుమానాస్పదంగా బాలుడి మృతి

గెదళ్లవంపు (మొగల్తూరు), న్యూస్‌టుడే: మండలంలోని ముత్యాలపల్లిలో బాలుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా.. మచిలీపట్నంలో నివసిస్తున్న లచ్చన్న, దుర్గమ్మ దంపతుల కుమారుడు కోటేశ్వరరావు (8) గ్రామంలో ఏటిఒడ్డున నివసిస్తున్న లచ్చమ్మ వద్ద ఉంటున్నాడు. శనివారం సాయంత్రం చేపలు పట్టేందుకు లచ్చమ్మ కుమారుడు పెద్దిరాజుతో కలిసి ఉప్పుటేరు వద్దకు వెళ్లాడు. ఆదివారం సాయంత్రం వరకు తిరిగి రాలేదు. గెదళ్లవంపు సమీపంలో ఉన్న ఉప్పుటేరులోకి పడవలపై చేపలవేటకు వెళ్లిన మత్స్యకార యువకులకు బాలుడి మృతదేహం కనిపించింది. నీటి ప్రవాహానికి మృతదేహం కొట్టుకువచ్చి ఉంటుందని భావించి వారు గ్రామస్థులకు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న లచ్చమ్మ రాత్రివేళ గ్రామస్థుల సహాయంతో మృతదేహాన్ని వెతికి ఒడ్డుకు తీసుకొచ్చి పరిశీలించారు. కోటేశ్వర రావుగా గుర్తించారు. పెద్దిరాజు ఆచూకీ మాత్రం తెలియరాలేదు. చేపలు పట్టేందుకు పెద్దిరాజుతో కలిసి ఉప్పుటేరులోకి దిగడంతో ప్రమాదవశాత్తు మునిగి మృతిచెంది ఉంటాడని గ్రామస్థులు భావిస్తున్నారు.



కోటేశ్వరరావు మృతదేహం

రైలు ఢీకొని మహిళ దుర్మరణం

ఆకివీడు, న్యూస్‌టుడే: రైలు ఢీకొని ఆకివీడు రైల్వే స్టేషన్‌లో మహిళ మృతి చెందారు. ఆకివీడు సాలిపేటకు చెందిన తోట కనకదుర్గ(49) ఇటీవల తన కుమార్తెకు వివాహం చేశారు. ఈ సందర్భంగా మొక్కు తీర్చుకునేందుకు శనివారం విజయవాడ వెళ్లారు. తిరిగి ఆదివారం మధ్యాహ్నం ప్యాసింజర్ రైల్లో ఆకివీడు చేరుకుని పట్టాలు దాటుతుండగా విజయవాడ వెళ్లే మరో ప్యాసింజరు రైలు ఢీ కొనడంతో ఆమె మృతిచెందారు. చరవాణి ఆధారంగా స్థానికంగా ఉన్న బంధువులకు పోలీసులు సమాచారం ఇచ్చారు.



మృతి చెందిన మహిళ

మరమ్మతుల మాయాజాలం..!

ప్రయాణికులకు తప్పని నరకం

నిడదవోలు, న్యూస్‌టుడే:

★ రామారావు రాజమహేంద్రవరం నుంచి తాడేపల్లి గూడెంకు కుటుంబ సభ్యులతో కలిసి ఒక వివాహానికి బయలుదేరారు. రాజమహేంద్రవరం నుంచి నిడదవోలు ఆర్వోబీ వరకు రహదారి బాగుంది. నిడదవోలు ఆర్వోబీ వద్ద నుంచి తాడేపల్లిగూడెం వెళ్లేందుకు ఆర్వోబీ దిగి పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రహదారిపై నుంచి ప్రయాణించాలి. అక్కడ వరకు వచ్చిన రామారావు కారు ఆర్వోబీ వద్ద మలుపు తిప్పుతుండగా రహదారిపై ఏర్పడిన గోతుల నుంచి కారు బయటకు రాని పరిస్థితి. దీంతో కారులో ఉన్న రామారావు కుటుంబ సభ్యులంతా కిందకు దిగి కారును గోతుల నుంచి బయయటకు తెచ్చే ప్రయత్నం చేశారు. కారు అతికష్టం మీద బయటకు వచ్చింది. అప్పటికే వారి దుస్తులకు మరకలు కావడంతో వెనక్కి వెళ్లిపోయారు.

★ వెంకట్రావు తన కుటుంబసభ్యులతో తాడేపల్లి గూడెం నుంచి కొవ్వూరుకు ఓ వేడుకకు బయలుదేరారు. నిడదవోలు వరకు బాగానే వచ్చారు. నిడదవోలు ఆర్వోబీ వద్దకు వచ్చేసరికి కారు గోతుల్లో పడి ముందు చక్రం విరిగిపోయింది. దాంతో కారు అక్కడ నిలిచిపోవడంతో సొంత కారు ఉన్నా చివరకు మళ్లీ అద్దె కారు కట్టించుకుని వెళ్లారు. ఈ బాధలు రామారావు.... వెంకట్రావు కుటుంబసభ్యులకే కాదు. నిత్యం ఈ రహదారిపై ప్రయాణించే వేలాదిమంది ప్రయాణికులకు ఎదురవుతున్న వెతలు ఇవి. ఇదీ నిడదవోలు ఆర్వోబీ వద్ద ఉన్న ఆర్‌అండ్‌బి ప్రధాన రహదారి దుస్థితి.

2015లో గోదావరి పుష్కరాల సమయంలో నిడదవోలు పట్టణంలో ఆర్వోబీ చుట్టూ రింగ్‌రోడ్డు తరహాలో నిర్మించిన రహదారి నెల రోజులకే శిథిలావస్థకు చేరుకుంది. అనంతరం అనేక సందర్భాల్లో మరమ్మతులు చేసినా ఏ మాత్రం ప్రయోజనం కనిపించడం లేదు. అధికారులు మరమ్మతులు చేస్తున్నారే తప్ప... ప్రయాణికులకు కలుగుతున్న సదుపాయం నామమాత్రమేనని చెప్పవచ్చు. పుష్కరాల సమయంలో నిడదవోలు ఆర్వోబీ చుట్టూ రూ.25 లక్షలతో రింగ్‌రోడ్డు తరహాలో నిర్మించారు. తీరా పుష్కరాలు ముగిసిన కొద్ది రోజులకే రహదారి పలుచోట్ల గోతులు పడింది. అనంతరం అనేక సందర్భాల్లో మరమ్మతులు చేసినా అవి నిలవడం లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఆర్వోబీ, పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఏర్పడిన గోతులు వెన్ను విరుస్తున్నాయి. ప్రధానంగా కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన వేగనిరోధకాల వద్ద రహదారి పూర్తిగా దెబ్బతింది. అక్కడే ఆర్వోబీ నుంచి కిందకు దిగే వాహనదారులు, ఆర్వోబీపైకి ఎక్కేందుకు కూడా ఇదే మలుపు కావడంతో గోతుల్లో వాహనాలు నిలిచిపోతున్నాయి.

పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రహదారికి కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడ కూడా భారీగా గోతులు ఏర్పడ్డాయి. కనీసం వాహనదారులు రాకపోకలు సాగించడానికి ఏ మాత్రం అనువుగా లేకపోవడంతో వారంతా పక్కనే మరో బాట ఏర్పాటు చేసుకుని ఆర్వోబీ కింద నుంచి వెళ్లవలసిన పరిస్థితులు ఉన్నాయి. దీంతో రహదారి నాణ్యత మాట దేవుడెరుగు... కనీసం మరమ్మతులు చేసిన చోట అయినా గోతులు పడకుండా ఉండటం లేదు.

నిత్యం ప్రమాదాలే..

పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రహదారి వద్ద మట్టి కారణంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా నిత్యం అనేక మంది ద్విచక్రవాహనదారులు జారి పడుతున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం నాలుగు నుంచి ఐదు మంది వరకు ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాలపాలవుతున్నారు.

గణేష్‌చౌక్‌కూడలిలో

జిల్లాలోనే ప్రధానమైన మార్టేరు-ప్రక్కిలంక ఆర్‌అండ్‌బి రహదారిలో నిడదవోలు గణేష్‌చౌక్‌కూడలిలో తరచూ ఏర్పడుతున్న గొయ్యి ప్రమాదకరంగా మారుతోంది. ఇటీవలే మరమ్మతులు చేశారు. అయినా మళ్లీ గొయ్యి ఏర్పడుతుంది. ఇది మలుపు ప్రాంతంలో ఉండడంతో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. పంగిడి, గౌరీపట్నం వంటి ప్రాంతాల నుంచి నిత్యం వందలాది వాహనాలు వివిధ ప్రాంతాలకు వెళ్లి తిరిగి ఈ గొయ్యి ఉన్న ప్రాంతం నుంచే రాకపోకలు సాగించాల్సి ఉంది. తణుకు, నరసాపురం, పాలకొల్లు, రాజమహేంద్రవరం, చాగల్లు వంటి ప్రాంతాలకు ఈ రహదారిపై నుంచే వెళ్లవలసి ఉంటుంది. ఇంతటి ప్రధానమైన ఈ ప్రాంతాల్లోని గోతులకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు.



ఆర్వోబీ వద్ద ఏర్పడిన గోతుల్లో లోడు లారీ



పోలీస్‌స్టేషన్ ఎదురుగా రహదారి ఇలా..

రూ.40 లక్షలతో ప్రతిపాదనలు

నేల స్వభావం వల్ల ఆర్వోబీ, పోలీస్‌స్టేషన్‌ల వద్ద రహదారి తరచూ మరమ్మతులకు గురవుతోంది. ఇది ప్రధానమైన రహదారి కావడం వల్ల ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. ప్రస్తుతం రహదారి ఎక్కువసార్లు ఎక్కడైతే మరమ్మతులకు గురవుతుందో ఆ ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన సిమెంట్ రహదారి నిర్మాణానికి రూ.40 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలో నిధులు వచ్చే అవకాశం ఉంది. అంతవరకు తాత్కాలిక మరమ్మతులు చేపడతాం. గణేష్‌చౌక్‌కూడలిలోని గొయ్యికి ఇటీవలనే మరమ్మతులు చేశాం. అక్కడ కూడా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సి ఉంది. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. **-నందకిషోర్, ఆర్‌అండ్‌బి ఏఈ, నిడదవోలు**

ముద్రగడకు మద్దతుగా గోదావరిలో జలదీక్ష

ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్



ఆచంటలో ప్రదర్శనగా జలదీక్షకు వెళ్తున్న కాపులు



కోడేరు గోదావరిలో కాపుల జలదీక్ష

కోడేరు, పెనుమంచిలి(ఆచంట), న్యూస్‌టుడే: కాపులను బీసీల్లో చేర్చే రోజు దగ్గరలోనే ఉందని, పట్టువదలకుండా ఆందోళనలు, నిరసనలను ఉద్ధృతం చేసి విజయం సాధించే వరకూ కాపు జాతి నిద్రపోకూడదని కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నిమిల్లి వెంకట్రాయుడు పిలుపునిచ్చారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా ఆదివారం కాపు సంఘం ఆధ్వర్యంలో కోడేరు వద్ద గోదావరిలో పెద్దఎత్తున కాపులు గోదావరిలో జలదీక్ష కార్యక్రమం నిర్వహించారు. పెనుమంచిలి నుంచి పెద్దఎత్తున కాపు సోదరులు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలపై ఆచంట మీదుగా కోడేరు వరకూ ప్రదర్శనగా ముందుకు సాగారు. ఆచంట, పెదమల్లం, కరుగోరుమిల్లి, వల్లూరు నుంచి పెద్ద సంఖ్యలో కాపులు తరలివచ్చారు. కోడేరు పుష్కరఘాట్‌లో జలదీక్ష చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పెనుమంచిలిలో వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నిమిల్లి మాట్లాడుతూ కాపు ఉద్యమాన్ని అణగదొక్కి ఉద్యమనేత ముద్రగడను ఏకాకి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తున్న కాపు మంత్రులు, ఎమ్మెల్యేలు కాపు జాతికి ద్రోహం చేస్తూ ముద్రగడపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం తక్షణమే అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బేషరతుగా కాపులను బీసీలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు గణేశుల నాగేశ్వరరావు, తోలేటి రాంబాబు, చల్లా శ్రీనివాస్, గణేశుల సత్తిబాబు, గణేశుల పెద్దిరాజు, ముచ్చర్ల శ్రీరామ్, జక్కంపూడి కుమార్, వంకా నర్సింహరావు పాల్గొన్నారు.



తడికలపూడిలో కల్యాణ శ్రీనివాసుడు

వైభవంగా శ్రీనివాసుని కల్యాణం

తడికలపూడి(కామవరపుకోట), న్యూస్‌టుడే: కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఆదివారం రాత్రి 10 గంటలకు ఆర్య వైశ్య కల్యాణ మండపంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీనివాసుని కల్యాణం రంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలోని మహిళలు, భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. పూల మండపంలో ప్రత్యేక అలంకరణలో ఉన్న భూదేవి శ్రీదేవి సమేత వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.



TENTH English

ప్రతిభ

It goes without saying that language is the dress of thought. As such, we express our feelings and thoughts through words. The words we use in a sentence need to be precise, accurate and forceful. So to say, prepositions are such forceful, nay powerful words which govern the entire sentence. Therefore, a thorough practice of using correct prepositions is needed for the learner.

Nithin is fond *of* eating..

PREPOSITIONS

A Preposition is a word such as in, on, at or beside that is used before a noun or a noun phrase or a pronoun to show a link with another word or phrase.

★ Study the prepositions under lined in the following sentences:

1. Vaccination protects us from many diseases.
2. A man is known by the company the keeps.
3. Foundation of a house lies below the ground level.
4. Srinidhi has no appetite for sweets.

The words from, by, below and for are prepositions.

Kinds Of Prepositions

Prepositions have different functions: to indicate time, place, movement, direction, means, manner, purpose, source, concession, etc.

Examples: 1. The train arrived on time. (Time)
2. I met Sahithi at the theatre. (Place)
3. Shirisha went to the market for fruits. (Purpose)
4. Rishita drove along the main road in a hurry. (Direction)

A. Simple Prepositions: in ★ on ★ at ★ to ★ for ★ from ★ of ★ off out ★ by ★ till ★ with ★ through, etc.

Study the following sentences and observe the prepositions used in each sentence and note the function of the prepositions given in the brackets.

1. Vaishnavi waited for the doctor till he returned. (Time)
2. Naveen left Boath for Dubai. (Place)
3. Inspite of the hurdles, Kavya succeeded in her efforts. (Concession)

B. Compound Prepositions

about ★ above ★ across ★ along ★ amidst ★ among ★ around ★ before ★ behind ★ below ★ beneath ★ beside ★ between ★ beyond ★ inside ★ out side ★ within ★ with out

Examples: 1. A narrow path ran in between the two houses.
2. The moon moves around the Earth.
3. Inside the box was a diamond studded watch.
4. I cannot allow the work to continue beyond the end of December.

Exercise - 1

✪ *Fill in the blanks with suitable Simple Prepositions.*

1. Nithin is fond .... eating sweets.
2. English is quite different .... Telugu.
3. Malavika fell ... her bicycle and broke her leg.
4. Ashwini drove her car .... the side gate.
5. I'll return your book .... a week.

Exercise - 2

✪ *Fill in the blanks with suitable Compound prepositions.*

1. Apple and banana are .... the most popular fruits.
2. Moiz usually sits .... Saikumar in the class.
3. There is something special .... our Headmaster.
4. A new bridge is being built .... the river.
5. She looks nice .... make-up.

C. Compound Prepositional Phrases

Compound Prepositional Phrases consist of two or more words, such as due to, because of, together with, etc.

Examples:

1. The rowdy was arrested according to IPC 420.
2. I cannot see the film because a tall man is sitting infront of me.
3. Vijayendra Prasad goes to school along with Vamsi Krishna daily.
4. Ring the alarm bell in case of emergency.

✪ *Study the following compound Prepositional Phrases and note the meanings given to each of them*

Comp.Prep.Phrases	Meanings
along with	together with
on account of	because of
by means of	through the agency of
apart from	separate from
ahead of	earlier than something/ somebody
in front of	located before
in place of	as a substitute for
inspite of	disregarding the difficulty
in case of	in the event of
by way of	via
due to	on account of
for the sake of	for the good of
in addition to	added to
in accordance with	in agreement with

Examples: The thief entered the house by means of a broken window.

2. Shruthi attends special classes on Sundays in addition to regular practice.
3. We postponed our trip to Ramoji Film City due to bad weather.
4. Inspite of being rich, my neighbour is not happy.

Exercise - 3

✪ *Fill in each blank with the correct Compound Prepositional Phrases from those given under each sentence.*

1. .... his injury, Umesh will play in Sunday's match.
   a) Due to b) For the sake of c) In spite of
2. He sent me some flowers .... an apology.
   a) by way of b) in case of c) apart from
3. Is there parking space .... the hotel?
   a) ahead of b) in front of c) along with
4. She lost her way when she went into the jungle .... firewood.
   a) for the sake of b) in addition to c) in search of

Answers

Ex-1: 1) of 2) from 3) off 4) through 5) in
Ex-2: 1) among 2) beside 3) about 4) across 5) without
Ex-3: 1-c 2-a 3-b 4-c.



రచయిత
డి.నారాయణ,
విషయ నిపుణులు

జనరల్ స్టడీస్

ఫిజిక్స్

గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?

1. ఒక వాహనం తన ప్రయాణ దూరంలోని మూడు సమ దూరాలను వరుసగా 80, 60, 30 కి.మీ. / గంట వేగంతో ప్రయాణిస్తే దాని సగటు వేగం ఎంత? (కి.మీ./గంటల్లో)
1) 60 2) 50 3) 48 4) 24

2. ఖగోళశాస్త్రంలో 'పార్‌సెక్' దేనికి ప్రమాణం?
1) దూరం 2) కాలం 3) వేగం 4) పౌనఃపున్యం

3. ట్రాన్స్‌ఫార్మర్ మార్చలేని AC విద్యుత్‌కి సంబంధించిన అంశం?
1) వోల్టేజీ 2) కరెంట్ 3) పౌనఃపున్యం 4) పైవన్నీ

4. భూస్థావర (జియోస్టేషనరీ) ఉపగ్రహం భూమి కేంద్రం నుంచి సుమారు ఎంత ఎత్తులో ఉంటుంది?
1) 36000 కి.మీ. 2) 6,400 కి.మీ.
3) 21,000 కి.మీ. 4) 42,400 కి.మీ.

5. రేడియో రిసీవర్లలో ఉపయోగించే వలయం ఏది?
1) శుద్ధ నిరోధ వలయం 2) LC - ట్యాంక్ వలయం
3) శుద్ధ ప్రేరక వలయం
4) శుద్ధ కెపాసిటర్ వలయం

6. టెఫ్లాన్ పూత పూసిన లోహ పరికరాలను ఉపయోగించి అధిక వోల్టేజీ విద్యుత్ ప్రసారాలను నిలిపివేయకుండానే వాటిని తీసుకుని వెళ్లే తీగలను ముట్టుకుంటారు. ఎందుకంటే టెఫ్లాన్ ఒక...
1) విద్యుత్ బంధకం 2) అర్ధ వాహకం
3) విద్యుత్ వాహకం 4) అతివాహకం

7. గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?
1) పీడనం 2) ఆర్ద్రత
3) గాలి (పవన) వేగం 4) ఉష్ణోగ్రత

8. **ప్రతిపాదన (A):** పాలీవినైల్ క్లోరైడ్‌తో తయారైన రెయిన్ కోట్లను వర్షం నీరు తడపదు.
కారణం (R): పాలీవినైల్ క్లోరైడ్, నీటి మధ్య స్పర్శ కోణం 90° కంటే ఎక్కువ.
1) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ.
2) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ కాదు.
3) A, R రెండూ సరైనవి కావు.
4) A సరైంది. కానీ, R సరైంది కాదు.

9. శక్తి నిత్యత్వ నియమానికి ప్రతిరూపం -
1) లెంజ్ నియమం
2) ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం
3) కిర్కాఫ్ రెండో నియమం 4) పైవన్నీ

10. శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు ఘన పరిమాణం శూన్యం అవుతుంది.
2) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు పీడనం శూన్యం అవుతుంది.
3) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను పొందడం అసాధ్యం.
4) పైవన్నీ సరైనవే

11. కేంద్రక బలాలు....
1) ఆకర్షణ బలాలు 2) స్వల్ప అవధి బలాలు
3) అత్యంత బలమైన బలాలు 4) పైవన్నీ

12. రాకెట్ ఏ సూత్రం ఆధారంగా పని చేస్తుంది?
1) ద్రవ్యరాశి నిత్యత్వ నియమం
2) శక్తి నిత్యత్వ నియమం
3) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం 4) పైవన్నీ

13. ఉష్ణశక్తిని విద్యుత్‌శక్తిగా మార్చేది ఏది?
1) థర్మోకపుల్ 2) ఎలక్ట్రిక్ హీటర్
3) ఎలక్ట్రిక్ బల్బు 4) ఫొటో సెల్

14. స్వేచ్ఛగా కిందపడే వస్తువు...
1) మొత్తం యాంత్రిక శక్తి స్థిరం
2) స్థితిజ శక్తి క్రమంగా పెరుగుతుంది



రచయిత
డి. అనంత రామకృష్ణ
విషయ నిపుణులు

3) గతిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
4) 1, 3

15. ఎత్తయిన ప్రదేశం (విమానం) నుంచి చూస్తే ఇంద్రధనస్సు ఏ ఆకారంలో కనిపిస్తుంది?
1) అర్ధ వృత్తం 2) వృత్తం
3) పరావలయం 4) ఏదీకాదు

16. 40°C వద్ద ఉన్న 500 మి.లీ. నీటిని అంతే పరిమాణంలో, 70°C వద్ద ఉన్న నీటికి కలిపితే ఫలిత ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) 110° C 2) 55°C 3) 40°C 4) 65°C

17. ఒక వ్యక్తికి సరైన దృష్టి కోసం డాక్టర్ +2D కటకం వాడమని సలహా ఇచ్చారు. అది ఏ రకమైన కటకం? దాని నాభ్యాంతరం ఎంత?
1) కుంభాకార, 100 సెం.మీ.
2) పుటాకార, 10 సెం.మీ.
3) కుంభాకార, 50 సెం.మీ.
4) పుటాకార, 50 సెం.మీ.

18. కాంతి విరళ యానకం నుంచి సాంద్రతర యానకంలోకి ప్రసరిస్తే, దాని తరంగదైర్ఘ్యం (λ), పౌనఃపున్యం (υ) విలువలు ఏ విధంగా ఉంటాయి?
1) λ, υ రెండూ పెరుగుతాయి
2) λ పెరుగుతుంది, υ స్థిరం
3) λ తగ్గుతుంది, υ స్థిరం
4) λ, υ రెండూ తగ్గుతాయి

19. వస్తువు గతిజ శక్తి వేటిపై ఆధారపడుతుంది?
1) ద్రవ్యరాశి, ఎత్తు 2) వేగం, కాలం
3) ఎత్తు, త్వరణం 4) ద్రవ్యరాశి, వేగం

20. సమ వేగంతో వెళ్లే వస్తువు ....
1) చలన దిశ స్థిరం, వడి అస్థిరం
2) వడి స్థిరం, చలన దిశ అస్థిరం
3) వడి, చలన దిశ రెండూ అస్థిరం
4) వడి, చలన దిశ రెండూ స్థిరం

21. మానవుడి గుండె సగటున నిమిషానికి 75 సార్లు కొట్టుకుంటుంది. అయితే దాని స్పందన పౌనఃపున్యం ఎంత? (హెర్ట్జ్‌లలో)
1) 1.25 2) 3.25 3) 4.25 4) 2.25

22. R నిరోధం ఉన్న n నిరోధాలను సమాంతరంగా కలిపితే, ఫలిత నిరోధం...
1) nR 2) n^2 R 3) $\frac{R}{n^2}$ 4) $\frac{R}{n}$

23. వర్షాకాలంలో రోడ్లపై నూనె పొరలు రంగుల్లో కనిపించడానికి కారణం?
1) ధ్రువణం 2) వ్యతికరణం
3) పరిక్షేపణం 4) విక్షేపణం

24. పౌనఃపున్య మాడ్యులేషన్‌లో (FM) వాహక తరంగం పౌనఃపున్యం దేనికి అనుగుణంగా మారుతుంది?
1) సంకేత తరంగ తక్షణ పౌనఃపున్యం
2) సంకేత తరంగ తక్షణ దశ
3) సంకేత తరంగ తక్షణ కంపన పరిమితి
4) సంకేత తరంగ తక్షణ వేగం

25. నక్షత్రం నుంచి వెలువడే కాంతి క్రమంగా ఎరుపు రంగుకి మారితే, అది దేన్ని సూచిస్తుంది?
1) నక్షత్రం భూమి వైపు రావడాన్ని
2) నక్షత్రం విరామ స్థితిలో ఉండటాన్ని
3) నక్షత్రం భూమికి దూరంగా వెళ్లడాన్ని
4) నక్షత్రం ఉష్ణోగ్రత క్రమంగా తగ్గడాన్ని

జవాబులు

1-3	5-2	9-4	13-1	17-3	21-1	25-3
2-1	6-1	10-4	14-4	18-3	22-4	
3-3	7-1	11-4	15-2	19-4	23-2	
4-4	8-1	12-3	16-2	20-4	24-1	

కరెంట్ అఫైర్స్

ప్రతిభ

జాతీయం

ఆగస్టు 13: కీలక బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బాధ్యతలు చేపట్టిన మూడు వారాల్లో ఆరు కీలక బిల్లులపై సంతకాలు చేశారు. ఆయన ఆమోదం లభించడంతో ఇకపై అవి చట్టాలుగా రూపుదాల్చనున్నాయి.

★ బ్రిటిష్ కాలంనాటి రెండు చట్టాల స్థానంలో రూపొందించిన ది అడ్మిరాలిటీ (పరిధి, మారిటైమ్ క్లెయిమ్‌ల చెల్లింపు) బిల్లు; బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు (సవరణ) బిల్లు; జమ్మూ-కశ్మీర్‌కు వర్తించే గణాంకాల సేకరణ (సవరణ) బిల్లు; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) బిల్లు; నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (సవరణ) బిల్లు; ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ బిల్లులపై రామ్‌నాథ్ సంతకాలు చేశారు.

ఆగస్టు 14: భారతీయ భాషల్లో గూగుల్ వాయిస్ సెర్చ్

టెక్నాలజీ దిగ్గజ సంస్థ గూగుల్ తన వాయిస్ సెర్చ్ ఫీచర్‌కు కొత్తగా 8 భారతీయ భాషలను జోడించింది. ఇప్పటి వరకు హిందీ, ఇంగ్లిష్ భాషల్లోనే గూగుల్ వాయిస్ సెర్చ్ సౌలభ్యం అందుబాటులో ఉంది. ఇప్పుడు తెలుగు, బెంగాలీ, మలయాళం, తమిళం, గుజరాతీ, కన్నడ, మరాఠీ, ఉర్దూ భాషల్లోనూ దీన్ని అందించనున్నామని సంస్థ తెలిపింది.

★ గూగుల్ యాప్‌లో వాయిస్ సెట్టింగ్స్‌లో కావాల్సిన భాషను ఎంచుకోవాలని సూచించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 149 భాషలకు ఈ వెసులుబాటు ఉంది.



క్రీడలు టెస్ట్ సిరీస్ నెగ్గిన భారత్ ఆగస్టు 14

శ్రీలంకలో శ్రీలంకతో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-0 తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా శిఖర్ ధావన్ నిలిచాడు.

జీవించదగిన అత్యుత్తమ నగరం ఏది..?

ఆగస్టు 15: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశవ్యాప్తంగా 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆధార్ నుంచి అంతరిక్షం దాకా అన్ని అంశాలను స్పృశించారు.

★ 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే 2022 నాటికి ప్రతి పేద వ్యక్తికి పక్కా ఇల్లు నిర్మించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు, నల్లధనంపై కొరడా సహా తన ప్రభుత్వం చేపట్టిన అనేక సంస్కరణలు, పథకాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్య సాధన కోసం 'భారత్ చోడో' అని నినదించినట్లు ఇప్పుడు 'భారత్ జోడో' నినాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

★ సమష్టి సంకల్ప శక్తి ద్వారా 2022 నాటికి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసే దిశగా నవభారతాన్ని ఆవిష్కరించాలని మోదీ పేర్కొన్నారు.

★ ప్రధాని హోదాలో మోదీ చేసిన నాలుగు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ఇదే అత్యంత చిన్న ప్రసంగం (సుమారు 56 నిమిషాలు) కావడం విశేషం.

ఆగస్టు 16: రికార్డు స్థాయిలో ఆహారధాన్యాల ఉత్పత్తి

గత జూన్‌తో ముగిసిన 2016-17 పంట సంవత్సరంలో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 27.56 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంచనా వేసిన దానికంటే 20.30 లక్షల టన్నులు అధిక దిగుబడి వచ్చినట్లు పేర్కొంది.

★ 2015-16 (జులై - జూన్)లో 25.17 కోట్ల టన్నుల దిగుబడి వచ్చింది. 2013-14 లో వచ్చిన 26.50 కోట్ల టన్నుల దిగుబడే ఇంతవరకు రికార్డు.

★ వరి దిగుబడులు 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు, గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, తృణధాన్యాలు 3.85 కోట్ల టన్నుల నుంచి 4.41 కోట్ల టన్నులకు, పప్పుధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగాయి.

★ కంది, మినపప్పుల దిగుబడులు చాలా బాగుండటం గమనార్హం. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది.



ఆగస్టు 17: అమెరికా నుంచి అపాచీ హెలికాప్టర్లు

సైన్యం కోసం అమెరికా నుంచి ఆరు అధునాతన అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన దిల్లీలో సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపింది. రూ. 4,168 కోట్ల విలువైన ఈ ప్రతిపాదన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. దీనికి తోడు అధునాతన గ్రిగోరివిచ్ శ్రేణి స్టెల్త్ యుద్ధనౌకలకు రూ. 490 కోట్లతో రెండు జోర్యా గ్యాస్ టర్బైన్ ఇంజిన్లు కొనుగోలు చేయడానికి కూడా డీఏసీ ఆమోదం తెలిపింది

అంతర్జాతీయం

ఆగస్టు 12: కెన్యా అధ్యక్షుడిగా మళ్లీ ఉహురు కెన్యట్టా



ఆఫ్రికా దేశమైన కెన్యా అధ్యక్షుడిగా ఉహురు కెన్యట్టా రెండోసారి ఎన్నికయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో 54.27 శాతం ఓట్లు దక్కించుకున్న కెన్యట్టా విజయం సాధించినట్లు కెన్యా ఎన్నికల సంఘం ప్రకటించింది.

★ ప్రతిపక్ష నేత రైలా ఓడింగా 44.74 శాతం ఓట్లు పొందారు. అయితే ఎన్నికలు సక్రమంగా జరగలేదని, రిగ్గింగ్, ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందని ఓడింగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులు నిర్వహించిన ఆందోళనలు హింసాత్మకంగా మారి, 11 మంది మరణించారు.

ఆగస్టు 14: కలరా బారిన యెమన్

యెమన్‌లో కలరా విజృంభిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) వెల్లడించింది. 2017 ఏప్రిల్ నుంచి 5 లక్షలకుపైగా ప్రజలు దీని బారినపడగా 1975 మంది మృతి చెందినట్లు పేర్కొంది.

వార్తల్లో ప్రదేశాలు

ఆగస్టు 14:

హైదరాబాద్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు

ప్రపంచ పారిశ్రామికవేత్తల (వ్యవస్థాపకుల) వార్షిక శిఖరాగ్ర సదస్సును 2017 నవంబరు 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ హాజరుకానున్నారు. అగ్ర రాజ్యమైన అమెరికా ఈ సదస్సును నిర్వహిస్తుండటం విశేషం.


ఆగస్టు 16: అత్యుత్తమ నగరంగా మెల్‌బోర్న్

ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ రూపొందించిన గ్లోబల్ లివబిలిటీ నివేదిక ప్రకారం ప్రపంచంలో జీవించదగిన అత్యుత్తమ నగరంగా ఆస్ట్రేలియా రాజధాని మెల్‌బోర్న్ ప్రథమస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో వియన్నా (ఆస్ట్రియా), వాంకోవర్ (కెనడా) ఉన్నాయి.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

ఆగస్టు 17:

స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు



తెలుగు రాష్ట్రాల్లోని 35 ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు ఎంపికయ్యాయి. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుంచి 172 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికకగా వీటిలో 35 పాఠశాలలు తెలుగు రాష్ట్రాలకు చెందినవి కావడం విశేషం (ఏపీ నుంచి 21, తెలంగాణ నుంచి 14 ప్రభుత్వ పాఠశాలలు).

★ స్వచ్ఛ భారత్‌లో భాగంగా కేంద్రం ఈ పురస్కారాలను అందిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేందుకు ఉన్న సౌకర్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్రం వీటిని ప్రకటించింది.

★ తమిళనాడు నుంచి అత్యధికంగా 25 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికయ్యాయి. అత్యుత్తమ ఆరోగ్య-పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్న ఒక్కో పాఠశాలకు రూ. 50 వేల చొప్పున నగదు బహుమతి అందిస్తారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలంగాణ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఏడాది కొత్తగా 84,876 ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు కేసీఆర్ చెప్పారు.

★ 1936 లో నిజాం కాలంలో భూసర్వే జరిగిందని, ఆ తర్వాత మళ్లీ తమ ప్రభుత్వమే సమగ్ర భూ సర్వేను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. బడ్జెట్‌లో సింహభాగాన్ని సంక్షేమానికే వెచ్చిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పరిపూర్ణం చేసేందుకు నడుం బిగించినట్లు చెప్పారు.

★ 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21.7 శాతం ఆదాయ వృద్ధి రేటుతో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

ఆగస్టు 15: తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిరుపతిలోని తారకరామ మైదానంలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టుల కోసం రూ. 43 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పింఛనును రూ. 7 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రకటించారు.

పురుషోత్త పట్నం ఎత్తిపోతల ప్రారంభం

✪ గోదావరి నదిని ఏలేరుతో అనుసంధానించే పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

ఆగస్టు 16: ఐయూఐహెచ్ శంకుస్థాపన

రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మక ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఐయూఐహెచ్), అమరావతి మెడిసిటీ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుపై ఐయూఐహెచ్ రూ. 1600 కోట్లు వెచ్చించనుంది.

సిద్ధిపేటకు ఐఎస్ఓ 9001-2015 ధ్రువపత్రం

✪ అభివృద్ధి, సంస్కరణలతో దూసుకెళ్తున్న సిద్ధిపేట పురపాలిక మరో ఘనత సాధించింది. ఐఎస్ఓ 9001-2015 ధ్రువపత్రానికి ఎంపికై, రాష్ట్రంలో ఈ ఘనత సాధించిన తొలి పురపాలికగా నిలిచింది.

ఆగస్టు 16: తెలంగాణ పదాలతో నిఘంటువు

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ ప్రజల భాష, యాస చిరకాలం ఉండేలా లక్ష పదాలతో నిఘంటువు తయారీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అరుదైన పదాలన్నింటినీ సేకరించి అక్షరబద్ధం చేయాలనేది ప్రణాళిక. పదాల అన్వేషణకు అమరేశం రాజేశ్వర్ శర్మ, కట్టా శేఖర్ రెడ్డి, రవ్వా శ్రీహరి, ఘంటా చక్రపాణి, డాక్టర్ నలిమెల భాస్కర్‌లతో కమిటీ ఏర్పాటు చేశారు.

'ఓడీఎఫ్'గా హైదరాబాద్

✪ హైదరాబాద్ మహా నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా (ఓడీఎఫ్) ప్రకటిస్తూ జీహెచ్‌ఎంసీ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 11:

సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్ ప్రసూన్ జోషి



సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్‌గా కవి, పద్మశ్రీ ప్రసూన్ జోషి నియమితులయ్యారు. వచ్చే మూడేళ్ల కాలానికి ప్రసూన్ ఈ పదవిలో కొనసాగుతారు. పహ్లాజ్ నిహ్లాని స్థానంలో ప్రసూన్ నియమితులయ్యారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా విద్యాబాలన్, గౌతమి, జీవిత తదితరులు నియమితులయ్యారు.

✪ నాటి తరం పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి డబ్ల్యూహెచ్‌ఓ ఆయన్ను ఎంపిక చేసింది.

ఆగస్టు 14:

ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించి, డాక్టర్ 'దీదీ'గా ప్రఖ్యాతిగాంచిన భక్తియాదవ్ (91) ఇండోర్‌లో మరణించారు. మధ్యప్రదేశ్ తొలి మహిళా వైద్యురాలిగా గుర్తింపు పొందిన భక్తియాదవ్ గైనకాలజిస్టుగా అందించిన సేవలకు కేంద్రం పద్మశ్రీతో సత్కరించింది.

అవార్డులు

ఆగస్టు 14:

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

కేంద్ర ప్రభుత్వం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రాష్ట్రాల్లో ప్రతిభావంతమైన సేవలు అందించిన 990 మందికి అత్యున్నత పోలీసు పతకాలు ప్రకటించింది. వామపక్ష తీవ్రవాదులతో జరిగిన పోరులో ప్రాణాలర్పించిన చత్తీస్‌గఢ్ పోలీసు జవాను కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని ప్రకటించారు. కీర్తిచక్ర పురస్కారాన్ని అయిదుగురికి ప్రకటించారు. హవల్దార్ గిరిస్ గురుంగ్, మేజర్ డేవిడ్ మన్లుం, కమాండెంట్ ప్రమోద్ కుమార్ మరణానంతరం కీర్తిచక్రకు ఎంపికయ్యారు. మిగిలిన ఇద్దరిలో మేజర్ ప్రీతం సింగ్ కున్వార్, చేతన్ కుమార్ చీతా ఉన్నారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

ఉత్సవం.. మురవాలి భక్తజనం..!

- మొదలైన వినాయక చవితి సందడి
- అనుమతులు, నిబంధల అమలు తప్పనిసరి
- అపశ్రుతులు దొర్లకుండా పోలీసుశాఖ చర్యలు

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా భక్త బృందాలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాల్లో ఎక్కడా అపశ్రుతులు దొర్లకుండా పోలీసు శాఖ ముందస్తుగా కొన్ని చర్యలు చేపట్టింది. ఉత్సవాల కోసం వేదికలు ఏర్పాటు చేసేవారు కచ్చితంగా పోలీసుశాఖ, స్థానిక సంస్థల అనుమతి పొందడంతో పాటు నిబంధనలను కచ్చితంగా పాటించి సహకరించాలని వివిధ శాఖల అధికారులు కోరుతున్నారు.



గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం కమిటీల సభ్యులు రెండునెలల ముందుగానే ప్రణాళిక రూపొందించుకుని దానికి అనుగుణంగా నిధులు సేకరించి సిద్ధంగా ఉంటారు. భారీ గణనాథుని విగ్రహాలను దూరప్రాంతాల్లో తయారు చేయించి మరీ తీసుకువస్తుంటారు. జిల్లా కేంద్రమైన ఏలూరుతో పాటు భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, జంగారెడ్డిగూడెం, నరసాపురం, నిడదవోలు తదితర ప్రాంతాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏటా పెద్దఎత్తున చవితి ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో పెద్దఎత్తున పందిళ్లు వేసి విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో ఆయా ప్రాంతాల్లో ఏటా 10 వేలకు పైగా భారీ విగ్రహాలు ఏర్పాటు చేస్తారని సమాచారం. 10 నుంచి 20 అడుగుల విగ్రహాలను పెట్టేందుకు కమిటీ నిర్వాహకులు సిద్ధపడుతున్నారు. ఇదే క్రమంలో ఉత్సవాల్లో ఎలాంటి అపశృతులు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ కూడా అప్రమత్తమైంది. దీనిలో భాగంగానే భారీ విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రాంతాలను ముందుగానే గుర్తిస్తున్నారు. ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకున్నాకే ఏర్పాట్లు చేసుకోవాలని.. నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని పోలీసు శాఖ కోరుతుంది. నిర్వాహకులు ఈనెల 25 లోపు దరఖాస్తులను సంబంధిత పోలీసు స్టేషన్‌లలో ఇచ్చి అనుమతి పొందాలని ఎస్పీ ఎం. రవిప్రకాష్ తెలిపారు.

నిమజ్జనాలకు ముందస్తు ప్రణాళిక..

ఉత్సవాల అనంతరం గణపతి విగ్రహాల నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంటారు. ఈ సందర్భంలో గతంలో కొన్ని అపశృతులు చోటుచేసుకున్నాయి. నిమజ్జనం చేసే చోట నీటిలో మునిగిపోయి చనిపోవటం, ఊరేగింపు సమయాల్లో రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిలిచిపోవటం, అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్న ఘటనలు జిల్లాలో జరిగాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని అలాంటివి పునరావృతం కాకుండా పోలీసు శాఖ ముందస్తుగా భద్రతా ఏర్పాట్లు చేయనుంది. ఈ క్రమంలోనే ఉత్సవ కమిటీ నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు చేశారు.

- ✪ విగ్రహాన్ని నిమజ్జనం చేసే తేదీ, ఎంతమంది ఊరేగింపులో ఉంటారు. ఏ తరహా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయో ముందుగానే పోలీసులకు తెలపాలి.
- ✪ ఆ వివరాలను బట్టి పోలీసులు ఏ మార్గం గుండా నిమజ్జన ఊరేగింపు వెళ్లాలో రూట్‌మ్యాప్ తయారు చేసి బందోబస్తును ఏర్పాటు చేస్తారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటారు.
- ✪ ఊరేగింపుల్లో ఉపయోగించే వాహనాల సామర్థ్యానికి సంబంధించి రవాణా శాఖ నుంచి ధ్రువపత్రం పొందాల్సి ఉంటుంది.
- ✪ ఊరేగింపు సమయంలో సౌండ్ సిస్టం శబ్దాలు 10 డెసిబుల్స్ మించకుడదు.
- ✪ ఊరేగింపుల్లో అశ్లీల నృత్యాలు, అసభ్యకర పాటలు ఏర్పాటు చేస్తే పోలీసుపరంగా చర్యలు తీసుకుంటారు.
- ✪ నిమజ్జనం చేసేచోట ప్రత్యేక విద్యుత్ దీపాలతో పాటు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

అనుమతులు తప్పనిసరి

- ✪ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ముందుగానే పోలీసుశాఖ, స్థానిక మున్సిపాలిటీ లేదా పంచాయతీ, విద్యుత్తుశాఖ అనుమతులు తీసుకోవాలి.
- ✪ విగ్రహాన్ని ఏర్పాటు చేసే స్థలం, కమిటీ సభ్యుల వివరాలు, సంబంధిత ఫోనునెంబర్లను స్థానిక పోలీసుస్టేషన్‌లో పొందుపరచాలి.
- ✪ ఉత్సవాల వద్ద మైక్ ఉపయోగించుకునేందుకు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకొనేందుకు అనుమతి కోసం డీఎస్పీ కార్యాలయానికి దరఖాస్తు చేయాలి. దరఖాస్తు చేసే వ్యక్తి ఆధార్‌కార్డు, పూర్తి వివరాలను మీ సేవ కేంద్రానికి వెళ్లి పొందుపరచాలి. అక్కడ నుంచి పత్రాలను డీఎస్పీ కార్యాలయానికి తీసుకువెళ్లి అనుమతి పొందాలి. మైక్ ఉపయోగిస్తే రోజుకు రూ. 100 చొప్పున రుసుమును ముందుగానే మీసేవ కేంద్రంలో చెల్లించాల్సి ఉంటుంది.
- ✪ ఏర్పాటు చేసే విగ్రహాల ఎత్తు, బరువు వివరాలను తెలియచేయాలి. ఎన్ని రోజులు కార్యక్రమాలు నిర్వహిస్తారో తెలపాలి. విగ్రహాల ఎత్తు 15 అడుగులు మించితే రోడ్ల భవనాల శాఖ అధికారుల నుంచి కూడా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.
- ✪ ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాల్లో, వివాదాస్పద, సమస్యాత్మక ప్రాంతాల్లో పందిళ్లు వేసి విగ్రహాలు పెట్టుకునేందుకు అనుమతి ఉండదని పోలీసు అధికారులు చెబుతున్నారు.
- ✪ అనుమతి పొందాక పెద్ద విగ్రహాలు పెట్టే వేదిక వద్ద ఒక కానిస్టేబుల్‌ను, చిన్న చిన్న విగ్రహాల సముదాయంలో అవసరాన్ని బట్టి పోలీసుల గస్తీని ఏర్పాటు చేస్తారు.
- ✪ విద్యుత్తు తీగలకు తగలకుండా పందిళ్లను ఏర్పాటు చేయాలి.
- ✪ నిర్వాహకులు ఉత్సవ పందిళ్ల వద్ద ప్రతిరోజు రాత్రి ఇద్దరు వ్యక్తులను కాపలాగా పెట్టాలి.
- ✪ అగ్నినిరోధక సాధనాలను, నీటిని అందుబాటులో ఉంచాలి.

ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి



వినాయక చవితి ఉత్సవాలను జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. ఇదే సమయంలో ఎలాంటి అపశృతులకు తావులేకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ముందుగానే పోలీసుల అనుమతి తీసుకుని దానికి అనుగుణంగా కార్యక్రమాలు చేయాల్సి ఉంది. పోలీసుశాఖ పరంగా అవసరమైన సహాయసహకారాలు వారికి అందిస్తాం. నిమజ్జనం సమయాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాం. నిబంధల విషయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు.

- ఎం. రవిప్రకాష్, ఎస్పీ




భీమడోలు భీమేశ్వరస్వామి దేవాలయం వద్ద అధికారులు

భీమేశ్వరస్వామి ఆభరణాలు స్వాధీనం

భీమడోలు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన భీమడోలులోని శ్రీపార్వతీ సమేత భీమేశ్వరస్వామి ఆలయ డిప్యూటీ అర్చకుడు కాళ్లకూరి సాంబశివశర్మపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనను విధుల నుంచి తొలగించిన దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు స్వామివారి ఆభరణాలను ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో ఆలయం వద్ద అర్చక కుటుంబ సభ్యులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దేవాలయ అర్చక విధుల నుంచి తొలగిస్తూ మంజూరైన ఉత్తర్వులను అర్చకుడుగా వ్యవహరిస్తున్న సాంబశివశర్మ వాటిని తీసుకోనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారుల బృందం ఆలయానికి వచ్చి తలుపులు తీయించారు. అర్చకుని పెద్ద కుమార్తె భ్రమరాంబ ఆలయంలోకి వెళ్లి తమ తండ్రి ఏన్నో ఏళ్లుగా శివాలయంలో విధులు నిర్వహిస్తున్నారని..ఆయన విధుల నుంచి తొలగించవద్దంటూ దేవాదాయశాఖ అధికారులతో వాదన చేశారు. స్పందించిన పోలీసులు ఆమెను ఆలయం నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం ఆలయంలోని స్వామివారి ఆభరణాలు, ఇతర వస్తువులను దేవాదాయశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ అనురాధా, కార్యనిర్వహణాధికారులు రామాంజనేయులు, కృష్ణంరాజు, స్థానిక వీఆర్వో రామకృష్ణ, దేవాలయ పాలకవర్గ అధ్యక్షుడు యర్రంశెట్టి సాంబశివరావు, సర్పంచి పైడిమాల శిరీషాయుగంధర్, ఉపసర్పంచి యలమర్తి లక్ష్మణ్, నీటిసంఘం అధ్యక్షుడు కోడూరి కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు శేషపు గిరి తదితరులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ కలెక్టర్' నేడు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె. హైమావతి తెలిపారు. ప్రజలు ఉదయం 7.30 నుంచి 8.30 గంటల మధ్యలో 98662 63344 నెంబరుకు ఫోనుచేసి సమస్యలను తెలియజేయవచ్చున్నారు. ఆయా సమస్యలను కలెక్టర్ కె. భాస్కర్ స్వయంగా విని పరిష్కార చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు జిల్లా అధికారుల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్‌లో నిర్వహిస్తారన్నారు. తర్వాత ఉదయం 10 గంటలకు 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు.



డెలివరి సిస్టమ్ నుంచి కుడి కాలువలోకి పరుగులు తీస్తున్న గోదారమ్మ

గోదారమ్మ ఎగిసి పడుతూ..

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 24 పంపుల నుంచి పోలవరం ప్రాజెక్టు కుడి కాలువలోకి ఎగిసి పడుతున్న గోదారమ్మ సవ్వడులు సందర్శకులను పరవశింపజేస్తున్నాయి. పోలవరం మండలం ఇటుకలకోట వద్ద నిర్మించిన డెలివరి సిస్టమ్ నుంచి పాల నురగలా పొంగిపొర్లుతున్న గోదారమ్మ అందాలను 'న్యూస్‌టుడే' కెమెరా క్లిక్‌మనిపించింది. దూరప్రాంతాల నుంచి వస్తున్న సందర్శకులు, రైతులు స్వీయ చిత్రాలు తీసుకుంటున్నారు.